అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :07 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ బుధవారం- 10 - సెప్టెంబర్- 2025

## కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ



- మీ రికార్డు స్థాయి విజయాల రహస్యం ఏంటని పాటిల్‌ను అడిగిన లోకేశ్
- నిత్యం ప్రజలతో మమేకం కావడమేనని బదులిచ్చిన కేంద్రమంత్రి
- గుజరాత్‌లో పాటిల్ చేసిన అభివృద్ధి పనులపై ఆసక్తికర చర్చ

అమరావతి :ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. సీఆర్ పాటిల్ పోటీ చేసిన తొలి ఎన్నిక నుంచి గత నాలుగు విడతలుగా ఘనవిజయాలు సాధిస్తూ, మిగతా..2లో

# తొలి త్రైమాసికంలో రెండంకెల వృద్ధి....

## తదుపరి కార్యాచరణపై సీఎం చంద్రబాబు ఫోకస్

- తొలి త్రైమాసికంలో 10.50 శాతంగా రాష్ట్ర వృద్ధి రేటు
- జాతీయ సగటు 8.8 శాతాన్ని అధిగమించిన ఏపీ ప్రగతి
- రెండంకెల వృద్ధిపై సీఎం చంద్రబాబు సంతృప్తి
- పరిశ్రమల రంగంలో అత్యధికంగా 11.91 శాతం పెరుగుదల
- పూర్తి ఆర్థిక సంవత్సరానికి 17.1 శాతం వృద్ధి లక్ష్యం
- రూ.3.57 లక్షల కోట్లకు చేరిన రాష్ట్ర స్థూల విలువ జోడింపు




అమరావతి : సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.

**అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం**

## యూరియా అందుబాటులో ఉంది వారి మాటలు నమ్మొద్దు



- యూరియా సమస్య లేకపోయినా వైఎస్సార్సీపీ కావాలని రాజకీయం చేస్తోంది
- రబీకి 9.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది

అమరావతి : వైఎస్సార్సీపీ హయాంలో యూరియా కోసం రైతులు అవస్థలు పడ్డారని కూటమి ప్రభుత్వం ముందుగానే యూరియా సరఫరా చేసి కొరతకు తెరదించిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు చొరవ వలన, కేంద్ర మంత్రి నడ్డాతో మాట్లాడటం వలన అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా 2 రోజుల్లో రాష్ట్రానికి రానుందని వెల్లడించారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా యూరియా సమస్య లేదని వైఎస్సార్సీపీ కావాలని రాజకీయం చేస్తోందని దుయ్యబట్టారు. మిగతా..2లో

## నేపాల్ ప్రధాని కేపీ ఓలీ రాజీనామా

## సైన్యం చేతుల్లోకి పాలన పగ్గాలు!

- వరుసగా మంత్రుల రాజీనామాలు
- ప్రజలు గుమిగూడకూడదని ఆంక్షలున్నా లెక్కచేయకుండా ఆందోళన చేపట్టారు.
- అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు.



ఢిల్లీ : నేపాల్‌లో మరోసారి రాజకీయ సంక్షోభం తలెత్తింది. రెండు రోజులుగా సాగుతున్న ఘర్షణలకు బాధ్యత వహిస్తూ ప్రధాని పదవికి కేపీ శర్మ ఓలి రాజీనామా చేశారు. సామాజిక మాధ్యమాలపై నిషేధం ఎత్తివేసినా నేపాల్?లో ఆందోళనలు సద్దుమణగకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అవినీతి పరులపై చర్యలు తీసుకోవాలంటూ ఇంతకుముందు కాఠ్మండూ సహా పలు జిల్లాల్లో యువత ముఖ్యంగా విద్యార్థులు నిరసన చేపట్టారు. ప్రజలు గుమిగూడకూడదని ఆంక్షలున్నా లెక్కచేయకుండా ఆందోళన చేపట్టారు. మాజీ ప్రధానులు, మంత్రుల ఇళ్లపై రాళ్ల దాడులు జరిగాయి. మిగతా..2లో

## కెనడాకు కూడా పాకిస్థాన్ పరిస్థితే ఎదురవుతుంది




- ఖలిస్థానీ ఉగ్రవాదుల విషయంలో కెనడాకు తీవ్ర హెచ్చరిక
- ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే పాకిస్థాన్ లాంటి పరిస్థితేనని నివేదిక వెల్లడి
- కెనడా గడ్డపై ఖలిస్థానీ ఉగ్ర నిధుల సేకరణ జరుగుతోందని అంగీకారం
- కెనడా ప్రభుత్వ ఆర్థిక శాఖ నివేదికలోనే ఈ నిజాలు వెల్లడి
- స్వచ్ఛంద సంస్థల పేరుతో విరాళాలు, డ్రగ్స్ దందాతో నిధుల సేకరణ

## ఆపరేషన్ సిందూర్ వేళ 400మంది శాస్త్రవేత్తలు 247 సేవలందించారు

- 400లకు పైగా శాస్త్రవేత్తలు 247, పూర్తి సమయం పనిచేశారని వెల్లడి
- "ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం కచ్చితత్వంతో పనిచేస్తూ అవసరమైన సమాచారాన్ని అందించాయి.



ఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ సమయంలో 400 మంది శాస్త్రవేత్తలు నిరంతరం పనిచేసినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ వీ నారాయణన్ వివరించారు. ఎర్త్ అబ్జర్వేషన్, కమ్యూనికేషన్ శాటిలైట్ల పనితీరును పరిశీలిస్తూ జాతీయ భద్రత అవసరాలకు అనుగుణంగా ఉపగ్రహాల సమాచారాన్ని అందించినట్లు తెలిపారు. దిల్లీలో జరిగిన ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 52వ జాతీయ మేనేజ్‌మెంట్ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని చెప్పారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం - ఆ జిల్లాలకు ఎల్లో అలెర్ట్

- వాయవ్య బంగాళాఖాతంలో దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా మీదుగా కొనసాగుతున్న ఆవర్తనం
- వచ్చే 24 గంటల్లో పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ



వాయవ్య బంగాళాఖాతంలో దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్రమట్టం నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉంది. ఈ ప్రభావంతో వచ్చే 24 గంటల్లో విజయనగరం, విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లో ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ ప్రభావంతో బుధవారం అల్లూరి, ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్లలో ఎల్లో అలెర్ట్ జారీ చేసినట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. అల్పపీడన ప్రభావంతో 5 రోజుల పాటు ఉరుములతో మిగతా..2లో


## మహారాష్ట్ర నుంచి భారీగా దిగుమతి

- తక్కువకు ఇస్తున్నా కర్నూలు ఉల్లిపై అనాసక్తి
- మహారాష్ట్ర నుంచే ఉల్లిని దిగుమతి చేసుకుంటున్నహెూటళ్ల యజమానులు
- స్థానికంగా పండించిన ఉల్లి వారం, పది రోజుల మించి నిల్వ ఉండటం లేదని వెల్లడి



గతేడాది కర్నూలు జిల్లాలో పండించిన ఉల్లి క్వింటాకు రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకూ ధర పలికింది. ప్రస్తుతం మహారాష్ట్ర నిల్వలు పెద్ద ఎత్తున వస్తుండటంతో జిల్లాలో సాగైన ఉల్లికి డిమాండ్ తగ్గింది. క్వింటాకు రూ.1,000 కూడా పలకడం లేదు. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి మిగతా..2లో

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి కవిత మద్దతు




- సుదర్శన్ రెడ్డి గెలిస్తే ఉపరాష్ట్రపతి పదవికి వన్నె తెస్తారన్న కవిత
- సుదర్శన్ రెడ్డి గెలవాలని కోరుకుంటున్నానని వ్యాఖ్య
- ఉపరాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉంటామని ప్రకటించిన బీఆర్ఎస్

## రేవంత్ మాటలు వింటే అబద్ధాలు సైతం ఆత్మహత్య చేసుకొంటాయి




- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి నిప్పులు చెరిగారు.
- రేవంత్ రెడ్డి చెప్పే మాటలకు అబద్ధాలు సైతం ఆత్మహత్య చేసుకుంటాయని ఆయన ఎద్దేవా చేశారు.

## సీఎం రేవంత్ అబద్దాలు.. అసత్యాల ప్రవాహంలో మునిగిపోయాడు

- రేవంత్ రెడ్డి నోరు విప్పితే అబద్ధాలు తప్ప ఏం లేదని రుజువయింది
- రేవంత్ రెడ్డి మాటలు వింటుంటే అబద్ధాలు కూడా ఆత్మహత్య చేసుకుంటాయి.




హైదరాబాద్ : మేడిపండు చూడు మేలిమై ఉండును పొట్ట విప్పి చూడు పురుగులు ఉండును అన్నట్టు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే అబద్ధాలు తప్ప ఏం లేదని రుజువయింది అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆయన తీరు ఎట్లా ఉందంటే అన్నీ వదిలేసి నడి బజార్లో నిలబడ్డట్టుంది. నిండా మునిగినోనికి నాకేముంది అన్నట్టు అబద్ధాలు, అసత్యాల ప్రవాహంలో మునిగిపోయాడని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి మాటలు వింటుంటే అబద్ధాలు కూడా ఆత్మహత్య చేసుకుంటాయి. గోబెల్స్‌ని మించిపోయిండు రేవంత్ రెడ్డి. ఎల్లంపల్లి ప్రాజెక్టును మేమే కట్టామని అంటాడు. రేవంత్ కత్తెర జేబులో పెట్టుకోని తిరుగుతున్నాడు. ఏడ రిబ్బన్ కనిపిస్తే అక్కడ కత్తిరిస్తున్నాడు. నిన్న రేవంత్ రెడ్డి ప్రారంభించిన ట్యాంకులు కేసీఆర్ హయాంలో ప్రారంభించినవి. ఎల్లంపల్లి ప్రాజెక్టు మేమే కట్టామంటున్నారు. మీలాగా చిన్నగా ఆలోచించి పేర్లు మార్చాలని

మొదటి పేజి తరువాయి

## యూరియా అందుబాటులో ఉంది - వారి మాటలు నమ్మొద్దు

రబీకి 9.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది. రూ.130 కోట్లు ఖర్చు చేసి 7.37 లక్షల మందికి విత్తనాలు రాయితీతో అందించాం. ఉచిత పంటల బీమా పేరుతో వైఎస్సార్సీపీ మోసం చేసింది'.- అచ్చెన్నాయుడు, మంత్రి రైతుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారు: నాడు వ్యవసాయాన్ని నాశనం చేసిన వైఎస్సార్సీపీ నాయకులు నేడు అన్నదాత పోరు పేరుతో గొడవలు సృష్టిస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో యూరియా కొరత లేకపోయినా రైతుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 1,500 టన్నుల యూరియా బ్లాక్ మార్కెట్‌లో అమ్మేసిన చరిత్ర గత ప్రభుత్వ నేతలదని మండిపడ్డారు. మామిడి, పొగాకు, కోకో, ఉల్లికి కూటమి ప్రభుత్వం మద్దతు ధర కల్పించి రైతుల్ని ఆదుకుందని తెలిపారు. వైఎస్సార్సీపీ నేతలు యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వం 42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటే తాము 68 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని వెల్లడించారు. 24 గంటల్లో ధాన్యం కొనుగోలు సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేశామని అన్నారు. ఉల్లికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించలేదని కానీ తాము క్వింటాలు రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నదాతల్ని అన్ని విధాలా ఆదుకుంటున్నామని మంత్రి పార్థసారథి తెలిపారు.

## కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ

అంతకంతకు మెజారిటీ పెంచుకుంటూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేయడంపై మంత్రి లోకేశ్ అభినందించారు. ఇంతలా ప్రజల అభిమానాన్ని చూరగొనడం వెనుక విజయ రహస్యం ఏమిటని వాకబు చేశారు. ఈ సందర్భంగా పాటిల్ బదులిచ్చారు. అనునిత్యం ప్రజలతో మమేకం అవుతూ.. వారితోనే ఉండటమే తన విజయ రహస్యమని చెప్పారు. "పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాల అమలుతోపాటు నవసారీని దేశంలోనే మొదటి స్మోక్‌లెస్ జిల్లాగా తీర్చిదిద్దాం. సూరత్ నగర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాం. వస్త్ర%-%వజ్ర పరిశ్రమలకు విధానాలు, మౌలిక వసతులు, సూరత్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ సౌకర్యాలతో అభివృద్ధి చేశాం. నవసారీ పరిధిలోని చిఖ్లీ గ్రామ పంచాయతీని సన్సద్ ఆదర్శ్ గ్రామ యోజన కింద అభివృద్ధి చేయగా, అది దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. రెండో దశ కోవిడ్ సమయంలో, రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తల ద్వారా కోవిడ్ కేర్ సెంటర్లను ప్రారంభించి సేవలందించాం" అని పాటిల్ వివరించారు. గుజరాత్‌లోని నవసారి లోక్ సభ నియోజకవర్గం ఎంపీగా 2009 నుంచి వరుసగా నాలుగు సార్లు సీఆర్ పాటిల్ ఎన్నికయ్యారు. 2009 లోక్ సభ ఎన్నికల్లో నవసారి నుంచి పోటీ చేసిన సీఆర్ పాటిల్ 1,32,643 ఓట్లతో నెగ్గారు. 2014లో 5,58,116 ఓట్ల మెజారిటీతో దేశంలో 3వ స్థానం, 2019లో 6,88,668 ఓట్ల మెజారిటీతో దేశంలో అగ్రస్థానం, 2024 ఎన్నికల్లో 7,73,551 ఓట్ల భారీ మెజారిటీతో దేశంలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఇక, ఈ భేటీలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లో గత 15 నెలలుగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి కూడా లోకేశ్ కేంద్రమంత్రికి వివరించారు.

## ఆపరేషన్ సిందూర్ వేళ
## 400మంది శాస్త్రవేత్తలు 247 సేవలందించారు

అని ఛైర్మన్ వీ నారాయణన్ అన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 7700 క్షేత్రస్థాయి పరీక్షలు పూర్తిచేశామని తెలిపారు. మరో 2300 పరీక్షలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. జాతీయ భద్రత, సరిహద్దు సంక్షోభం వంటి సమయాల్లో అంతరిక్ష రంగం కీలకంగా వ్యవహరిస్తుందన్న విషయం ఆపరేషన్ సిందూర్ సమయంలో మరోసారి స్పష్టమైంది. ఆ సమయంలో విస్తృతంగా డ్రోన్లు, మందుగుండు సామగ్రి భారీ స్థాయిలో వినియోగించడం, దేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్‌తీర్ వంటి రక్షణ వ్యవస్థ సామర్థ్యాలను పరిశీలించడంలోనూ ఇస్రో కీలక పాత్ర పోషిస్తోంది. ఇందుకు సంబంధించి ఆయా శాఖలతో పనిచేస్తోంది. ఇస్రో ప్రస్తుతం టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ శాటిలైట్ (టీడీఎస్), నౌకాదళం కోసం సిద్ధం చేసిన జీశాట్-7ఆర్ ప్రయోగించనుంది. ఇది ఇప్పటికే కక్ష్యలో ఉన్న జీశాట్-7 (రుక్మిణి) స్థానాన్ని భర్తీ చేయనుంది.

### ఏకంగా 40 అంతస్తుల భవనమంత భారీ రాకెట్ నిర్మించే పనిలో ఇస్రో

అంతకుముందు ఏకంగా 40 అంతస్తుల భవనమంత భారీ రాకెట్ నిర్మించే పనిలో నిమగ్నమైనట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. ఇటీవలె హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ఏడాది నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ ప్రయోగం, అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన కమ్యునికేషన్ శాటిలైట్‌ను కక్ష్యలోకి చేర్చడం వంటి ప్రాజెక్టులు చేపట్టనుందని వివరించారు.

### ఆపరేషన్? సిందూర్?తో కౌంటర్?

జమ్మూకశ్మీర్?లోని పహల్గాంలోకి ఏప్రిల్? 22న పాక్? ఉగ్రవాదులు చొరబడి హిందూ పర్యటకులే లక్ష్యంగా కాల్పులకు తెగబడ్డారు. ఉగ్రవాదుల దాడిలో ఏకంగా 26 మంది మృతిచెందగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్? ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్?, పీఓకేలోని 9 ఉగ్ర శిబిరాలపై దాడులు చేసింది. ఈ ఘటనతో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కుతోంది.

## కెనడాకు కూడా పాకిస్థాన్ పరిస్థితే ఎదురవుతుంది

ఖలిస్థానీ ఉగ్రవాద గ్రూపుల విషయంలో కఠినంగా వ్యవహరించని పక్షంలో కెనడా కూడా భవిష్యత్తులో పాకిస్థాన్ ఎదుర్కొంటున్న తీవ్ర పరిణామాలనే చవిచూడాల్సి వస్తుందని ఓ నివేదిక హెచ్చరించింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించిన పాకిస్థాన్, చివరికి అదే ఉగ్రవాదానికి బలవుతున్న విషయాన్ని గుర్తుచేస్తూ, కెనడా కూడా అదే ప్రమాదకరమైన మార్గంలో పయనిస్తోందని 'ఖల్సా వాక్స్' అనే పత్రిక తన నివేదికలో పేర్కొంది. భారత్‌కు వ్యతిరేకంగా ఖలిస్థానీ వేర్పాటువాదులు కెనడాలో యథేచ్ఛగా కార్యకలాపాలు సాగిస్తున్నా అక్కడి ప్రభుత్వం ఏళ్ల తరబడి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని నివేదిక విమర్శించింది. భారత జాతీయ పతాకాన్ని అవమానించడం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు ఇతర రాజకీయ నాయకులపై బహిరంగంగా విషం చిమ్మడం వంటివి చేస్తున్నా కెనడా ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించడం చూస్తుంటే ఆ గ్రూపులకు ప్రభుత్వ అండదండలు ఉన్నాయనే అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొంది. ఈ విషయంలో మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారని, ఆయన తర్వాత ప్రధాని పగ్గాలు అందుకున్న మార్క్ కార్నీ అయినా ఈ తప్పును సరిదిద్దుకుంటారో లేదో చూడాలని నివేదిక వ్యాఖ్యానించింది. కాగా, కెనడా ప్రభుత్వం ఇటీవల తొలిసారిగా తమ గడ్డపై ఖలిస్థానీ ఉగ్రవాద గ్రూపులు పనిచేస్తున్నాయని, నిధులు సేకరిస్తున్నాయని అధికారికంగా అంగీకరించడం గమనార్హం. మనీ లాండరింగ్, ఉగ్రవాద నిధుల సేకరణపై కెనడా ఆర్థిక శాఖ రూపొందించిన నివేదికలోనే ఈ వాస్తవాలను అంగీకరించింది. కెనడాతో పాటు మరికొన్ని దేశాల్లోనూ ఈ ఖలిస్థానీ గ్రూపులు నిధులు సేకరిస్తున్నట్లు అనుమానాలున్నాయని ఆ నివేదికలో ప్రభుత్వం పేర్కొంది. స్వచ్ఛంద సంస్థల పేరుతో మోసపూరిత విరాళాలు, డ్రగ్స్ అక్రమ రవాణా, వాహనాల దొంగతనం వంటి మార్గాల్లో ఈ గ్రూపులు నిధులు సమకూర్చుకుంటున్నాయని నివేదిక వెల్లడించింది. సిక్కు ప్రవాసుల నుంచి సేకరించిన విరాళాలను కూడా ఉగ్రవాద కార్యకలాపాలకు దుర్వినియోగం చేస్తున్నాయని తెలిపింది. అంతేకాకుండా, క్రౌడ్ ఫండింగ్, క్రిప్టోకరెన్సీ వంటి ఆధునిక పద్ధతులను కూడా ఉగ్ర నిధుల సమీకరణకు వాడుకుంటున్నట్లు కెనడా ప్రభుత్వ నివేదిక వివరించింది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా
## కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి కవిత మద్దతు

హైదరాబాద్: ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలవాలని కోరుకుంటున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కూడా అంజలి ఘటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలిస్తే ఉపరాష్ట్రపతి పదవికి వన్నె తెస్తారని ఆమె అన్నారు. అయితే, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. ఆమె ఇంకా మాట్లాడుతూ, కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకువెళతామని ఆమె అన్నారు. ఉన్నతమైన ఆశయాలతో అడుగు వేయాలని ఆలోచిస్తున్నామని అన్నారు. ఉన్నతమైన లక్ష్యం దిశగా సంప్రదింపులు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. సామాజిక తెలంగాణ సాధించే వరకు జాగృతి కార్యకర్తలు విశ్రమించబోరని అన్నారు. సామాజిక తెలంగాణ కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని ఆమె అన్నారు. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పనిచేశామని, ఇక ముందు కూడా పనిచేస్తామని కవిత అన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

## రేవంత్ మాటలు వింటే
## అబద్ధాలు సైతం ఆత్మహత్య చేసుకొంటాయి

హైదరాబాద్, సెప్టెంబర్ 09: తెలంగాణ ముఖ్యమంత్రి, గుంపు మేస్త్రి రేవంత్ రెడ్డి.. గోబెల్స్‌కు తాతగా మారిపోయారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి మాటలు వింటే అబద్ధాలు సైతం ఆత్మహత్య చేసుకుంటాయన్నారు. మంగళవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నీళ్లతోనే సీఎం రేవంత్ రెడ్డి.. మూసీ ప్రాజెక్టును చేపట్టారని ఎద్దేవా చేశారు. మూసీకి ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ నీళ్లు వస్తున్నాయని రేవంత్ పచ్చి అబద్ధాలు చెప్పారంటూ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజక్టులో భాగంగానే మల్లన్నసాగర్‌కు నీళ్లు వస్తున్నాయన్నారు హరీష్ రావు. కేసీఆర్ నిర్మించిన మల్లన్నసాగర్ హైదరాబాద్‌కు వరంగా మారిందని స్పష్టం చేశారు. నిజాలు ఒప్పుకుని.. ప్రజలకు క్షమాపణలు చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. అన్నీ వదిలేసి.. నడి బజారులో నిలబడినట్లుగా ముఖ్యమంత్రి తీరు ఉందంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజక్టులకు రిబ్బన్లు కట్ చేయటానికి.. జేబులో కత్తెర పెట్టుకుని రేవంత్ రెడ్డి తిరుగుతున్నారంటూ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కుర్చీకి ఉన్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి తగ్గిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం - ఆ జిల్లాలకు ఎల్లో అలెర్ట్

మొదటి పేజి తరువాయి

**కూడిన జల్లులు పడే అవకాశం ఉందని**

**వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు.**

**బంగాళాఖాతంలో ఆవర్తనం - ఆ జిల్లాలకు ఎల్లో అలెర్ట్**

60 మి.మీ పైగా వర్షపాతం నమోదు: సోమవారం (8-9-2025) విశాఖపట్నం, అనకాపల్లి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. కొన్ని చోట్ల గంటల వ్యవధిలోనే 60 మి.మీ పైగా వర్షపాతం నమోదైంది. అత్యధికంగా సాయంత్రం ఐదు గంటల వరకు విశాఖ జిల్లా పెందుర్తిలో 81 మి.మీ., అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో 68.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఈ వారాంతంలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఏపీతోపాటు తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్రపై దీని ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు విశాఖ జిల్లా గోపాలపట్నంలో సోమవారం భారీ వర్షం కురిసింది. జీవీఎంసీ 92వ వార్డులోని జిల్లా ఉన్నత పాఠశాలలోని ప్రహరీ గోడ.. వర్షానికి



కూలిపోయింది. ఆ సమయంలో విద్యార్థులు పాఠశాలలో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బంగాళాఖాతంలో ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపిన సంగతి తెలిసిందే. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా ఏపీ, ఒడిశా, తెలంగాణ వైపు కదిలే అవకాశముందని, దీని ప్రభావంతో ఈ నెలాఖరు వరకు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురవొచ్చని పేర్కొంది. మరోవైపు రాబోయే 4 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడొచ్చని అమరావతి వాతావరణ విభాగం తెలిపిన విషయం విదితమే. కోనసీమలో కురిసిన వానల కారణంగా పలు లంక గ్రామాల ప్రజలు వరదతో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. 10 లంక గ్రామాల ప్రజలు గోదావరి నదీ పాయలను మరపడవల్లో దాటి రాకపోకలు సాగిస్తున్నారు. కావలిలో 38.8 డిగ్రీల ఉష్ణోగ్రత: రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొంటున్నాయి. రోహిణి కార్తెలో మాదిరిగా ఉదయం పూట కోస్తా జిల్లాల్లోని పలు చోట్ల భానుడు భగభగ మండిపోతున్నాడు. సోమవారం ఎన్టీఆర్, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు తదితర జిల్లాల్లో తీవ్రమైన వేడి, ఉక్కపోతతో ప్రజలు అవస్థలు పడ్డారు. బాపట్ల, జంగమేశ్వరపురం, ఒంగోలు, కావలి, నెల్లూరు తదితర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 38 డిగ్రీలు దాటాయి. కావలిలో అత్యధికంగా 38.8 డిగ్రీలు నమోదైంది. ఇది సాధారణం కంటే 4.3 డిగ్రీలు అధికం.

# మహారాష్ట్ర నుంచి భారీగా దిగుమతి

మొదటి పేజి తరువాయి



తక్కువ ధరకే విక్రయిస్తున్నా సరే ప్రజలు, హోటళ్ల యజమానులు, దుకాణదారులు జిల్లా ఉల్లిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ప్రస్తుతం కిలో రూ.12కే విక్రయిస్తున్నా సరే మొగ్గు చూపని పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. పేరుకుపోయిన నిల్వలు: కర్నూలు మార్కెట్‌యార్డులో వేల టన్నుల సరకు పేరుకుపోయింది. ఉల్లిని కొనేవారు లేక మార్కెట్ వెలవెలబోతోంది. మహారాష్ట్ర ఉల్లి అయితే 6-8 నెలల పాటు నిల్వ ఉంటుందనీ, కానీ జిల్లాలో సాగైన ఉల్లి వారం, పది రోజుల మించి నిల్వ ఉండటం లేదనీ, అందుకే అక్కడి ఉల్లి తీసుకోవడానికి ఆసక్తి కనబరుస్తున్నామని నగరానికి చెందిన ఓ వ్యాపారి పేర్కొన్నారు. గతంలోని రబీ సీజన్‌లో మహారాష్ట్రలో ఎన్నడూ లేనంత భారీస్థాయిలో ఉల్లిపంట సాగైంది. దాంతో ఈ ఏడాది ఫిబ్రవరి ప్రారంభం నుంచే ఉమ్మడి జిల్లాకు వారానికి 20 లారీల చొప్పున వచ్చింది. అందుకు అనుగుణంగా ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు వారానికి దాదాపు 40 లారీల చొప్పున దిగుమతి చేసుకున్నారు. ఈ విధంగా వారానికి దాదాపు 20 లారీల వరకు పొరుగు సరకు వస్తోంది. ఇలా గడిచిన ఏడు నెలల్లో ఉమ్మడి జిల్లాకు వెయ్యి లారీలకు పైగా దిగుమతి అయినట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఒక్కో లారీలో 25-30 టన్నులు చొప్పున 30,000 టన్నుల వరకూ వచ్చింది. కట్టడి చేయడంలో అధికారులు విఫలం: మహారాష్ట్ర ఉల్లిని ఉమ్మడి జిల్లాలోకి అనుమతించకుండా కట్టడి చేస్తేనే తమకు కొంతైనా న్యాయం జరుగుతుందని రైతులు అంటున్నారు. పొరుగు రాష్ట్రాలకు చెందిన ఉల్లిని జిల్లాలోకి అనుమతించకుండా అడ్డుకట్ట వేయడంలో జిల్లా యంత్రాంగం విఫలమైంది. మహారాష్ట్ర సరకుకు అడ్డుకట్ట వేయడంతో పాటు టోకు వర్తకులు, హోటళ్ల యజమానులు, చిరువ్యాపారులు జిల్లాలో పండిన ఉల్లినే కొనేలా చర్యలు చేపడితేనే కొంతమేరకైనా గిట్టుబాటు ధర దక్కే అవకాశం ఉందని ఉల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన ఉల్లిని జిల్లా వ్యాపారులు రవాణా ఖర్చులతో కలిసి క్వింటా రూ.1900తో దిగుమతి చేసుకుంటున్నారు. స్థానికంగా క్వింటా రూ.2 వేల నుంచి రూ.2100తో కిలో రూ.20- రూ.25కు విక్రయిస్తున్నారు. కానీ జిల్లాలో పండిన ఉల్లిని మాత్రం ట్రేడర్లు క్వింటా రూ.600-800 లోపే కొనుగోలు చేస్తున్నారు. సరకు నాణ్యంగా ఉంటే చిరు వ్యాపారులు, హోటళ్లు, వ్యాపారులకు క్వింటా రూ.1000- 1500తో విక్రయిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.10-15 ధర మాత్రమే పలుకుతోంది.

# తొలి త్రైమాసికంలో రెండంకెల వృద్ధి...

మొదటి పేజి తరువాయి

సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు.

### పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి

జాతీయ సగటును మించి 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894



కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

### అధికారులు తెలిపిన వివరాలు...

వ్యవసాయం, అనుబంధ రంగాలు: తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65% వృద్ధి), చేపల పెంపకం-ఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52% వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది (8% వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది. పరిశ్రమల రంగం: మైనింగ్-క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54% వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93% వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57% వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది. సేవా రంగం: హోటళ్లు, రవాణా - పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92% వృద్ధి), రియల్ ఎస్టేట్ - ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70% వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08% వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1% వృద్ధి).

# నేపాల్ ప్రధాని కేపీ ఓలీ రాజీనామా
# - సైన్యం చేతుల్లోకి పాలన పగ్గాలు!

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో ప్రధాని ఓలీ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి పదవికి రాజీనామా చేశారు. సోమవారం ఆందోళనల్లో మరణాలకు బాధ్యత వహిస్తూ కేపీ శర్మ ఓలి రాజీనామా చేయాలని, దేశాన్ని విడిచిపోవాలంటూ రెండో రోజూ యువత రోడెక్కారు. అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. నిషేధాజ్ఞలు లెక్కచేయకుండా వీధుల్లోకి వచ్చి నిరసనలకు దిగారు. అడ్డుకోవడానికి ప్రయత్నించిన భద్రతా బలగాలతో ఘర్షణకు దిగారు. ప్రధానిని దొంగగా పేర్కొంటూ కేపీ శర్మ దేశాన్ని వదిలిపోవాలని డిమాండ్ చేశారు. భక్తాపూర్‌లోని బాల్‌కోట్‌లో ఉన్న ఓలీ ప్రైవేటు నివాసానికి నిప్పు పెట్టారు. తర్వాత బల్వతార్‌లోని అధికారిక నివాసంలోకి చొచ్చుకెళ్లారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో కేపీ శర్మ ఓలీ సాయంత్రం ఆరు గంటలకు అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. పరిస్థితి చక్కదిద్దుదామని యత్నించిన కేపీ శర్మ ఓలి, చర్చలతోనే సంక్షోభం పరిష్కారమవుతుందని చెప్పారు. ఈలోపే తన అధికారిక నివాసంలోకి ఆందోళనకారులు ప్రవేశించడంతో ఆయన పదవికి రాజీనామా చేశారు.

వరుసగా మంత్రుల రాజీనామాలు

వరుసగా రెండోరోజూ ఆందోళనలు కొనసాగడంతో నేపాల్ వ్యవసాయశాఖ మంత్రి రామ్‌నాథ్ అధికారి తన పదవికి రాజీనామా చేశారు. సోమవారం నిరసనకారుల పట్ల ప్రభుత్వం అనుసరించిన తీరును ఆయన ఖండించారు. ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం వల్ల 19 మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన విమర్శించారు. ఆరోగ్య, జనాభా శాఖ మంత్రి ప్రదీప్ పౌడ్యాల్ కూడా తన పదవికి రాజీనామా చేశారు. ఇప్పటికే ఘర్షణలకు బాధ్యత వహిస్తూ నేపాల్ హోంమంత్రి రమేష్ లేఖక్ రాజీనామా చేశారు. యువత మళ్లీ ఘర్షణకు దిగడంతో ఉదయం 8 గంటల 30 నిమిషాల నుంచి కాఠ్‌మాండూ, భక్తాపూర్, లలిత్‌పూర్ తదితర జిల్లాల్లో నిరవధిక కర్ఫ్యూ విధించారు. అయినా నిరసనకారులు విధ్వంసం కొనసాగించారు.

సైన్యం చేతుల్లోకి పాలన పగ్గాలు

మరోవైపు ప్రధాని పదవికి కేపీ శర్మ ఓలీ రాజీనామాతో నేపాల్ పాలన పగ్గాలు సైన్యం చేతుల్లోకి వెళ్లనున్నాయని తెలుస్తోంది. రాజీనామాకు ముందే కేపీ శర్మ ఓలీ నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్‌తో మాట్లాడారని తెలుస్తోంది. సురక్షితంగా వెళ్లిపోయేందుకు మిలిటరీ సహాయం కావాలని ఆయన అడిగినట్లు పేర్కొన్నాయి. ఓలీ దుబాయ్?కు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని ఓలీకి ఆర్మీ చీఫ్ సూచించినట్లు తెలుస్తోంది. ఈ ఘర్షణలను సైన్యం అదుపులోకి తీసుకువస్తుందని పేర్కొన్నట్లు సమాచారం. ఓలీ రాజీనామాతో మిలిటరీ రంగంలోకి దిగేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇదేసమయంలో త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. అన్ని విమానాలను రద్దు చేశారు. 300 మంది సైనికులను అక్కడ మోహరించారు. మంత్రులను వారి అధికారిక నివాసాల నుంచి ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా తరలిస్తున్నారు.

# సీఎం రేవంత్ అబద్దాలు.. అసత్యాల ప్రవాహంలో మునిగిపోయాడు

మొదటి పేజి తరువాయి

అనుకోలేదు. నీలాగా దిక్కుమాలిన దివాళాకోరు రాజకీయాలకు కేసీఆర్ పాల్పడలేదు. టిఆర్ఎస్ వచ్చిన తర్వాత నీటిపారుదుల శాఖ మంత్రిగా నేనే ఉన్నాను. ఎల్లంపల్లి ప్రాజెక్టు హై లెవెల్ బ్రిడ్జి పూర్తి కాలేదు. ఆర్అండ్ఆర్ పూర్తి కాలేదు. ల్యాండ్ అక్విజేషన్ పూర్తి కాలేదు. గ్రామ ప్రజలను ఖాళీ చేయించలేదు. టిఆర్ఎస్ వచ్చిన తర్వాత ఎల్లంపల్లి ప్రాజెక్టును 2052 కోట్లతో పూర్తి చేసి 2016లో పూర్తిస్థాయిలో 20 టీఎంసీల నీళ్లు నింపామని హరీశ్‌రావు గుర్తు చేశారు. మేము నీలాగా చిల్లర రాజకీయాలకు పోలేదు.. నిన్న నువ్వు చేసిన శంకుస్థాపన కూడా మేము నిర్మించిన కాళేశ్వరం నీళ్లనే తీసుకెళుతున్నావ్. ఎల్లంపల్లి కెపాసిటీ 20 టీఎంసీలు డెడ్ స్టోరేజ్ మూడు టీఎంసీలు. మిగిలిన 17 టీఎంసీల్లో సొంత ఆయకట్టు 1,65,000 ఎకరాలు అంటే 12 టీఎంసీలు పోతాయి. ఎన్టీపీసీ విద్యుత్ ఉత్పత్తికి ఆరున్నర టీఎంసీలు. మంచిర్యాల నియోజకవర్గంలో గూడెం లిఫ్ట్‌కు మూడు టీఎంసీలు. లోకల్లో రామగుండం లిఫ్ట్‌కు ఒక టీఎంసీ వాడుకుంటాం.. దానికి సామర్థ్యం కంటే ఎక్కువ వాడుతున్నాం ఇప్పటికీ. ఎల్లంపల్లి కెపాసిటీకి మించి మరో 20 టీఎంసీలు హైదరాబాద్‌కి ఎలా తెస్తావు రేవంత్ రెడ్డి? ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నావ్ రేవంత్ రెడ్డి? ఎందుకు గోబల్స్ ప్రచారం? ముఖ్యమంత్రి కుర్చీకున్న గౌరవాన్ని తగ్గిస్తున్నావు అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఎల్లంపల్లి నుండి మల్లన్న సాగర్‌కు నీళ్లు గాలిలో వస్తున్నాయా..? ఎల్లంపల్లిలో మేడారం దగ్గర మోటర్లు ఆఫ్ చేస్తే మేడారం రిజర్వాయర్లో పడతాయి.. లక్ష్మీ పంప్ హౌస్ ఆన్ చేస్తే వరద కాలువలో పడతాయి. అక్కడి నుంచి మిడ్ మానేరుకు నీళ్లు వస్తాయి.. మిడ్ మానేరు నుండి అనంతగిరి రిజర్వాయర్‌కు వస్తాయి. అక్కడనుండి రంగనాయక సాగర్‌కు వస్తాయి.. రంగనాయక సాగర్ నుండి మళ్లీ మోటార్ ఆన్ చేస్తే మల్లన్న సాగర్‌కు వస్తాయి.. ఎల్లంపల్లి నుండి మిడ్ మానేరు దాకా కూడా కెనాల్స్ గాని, గ్రావిటీ కెనాల్ కానీ, రిజర్వాయర్లు గాని, సబ్ స్టేషన్లు గాని, పంప్ హౌస్‌లు గాని అన్ని నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే. ఇవన్నీ కాళేశ్వరంలో భాగంగానే నిర్మించామని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ ముందు చూపుతో హైదరాబాద్ మంచి నీటి కోసం మల్లన్న సాగర్‌లో స్లూయిస్ కూడా నిర్మించి పెట్టిండు. గండిపేట దగ్గర కొబ్బరికాయ కొట్టినవంటే ఆ గండిపేటకు హిమాయత్ సాగర్‌కి వచ్చే నీళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు.. అవి కాళేశ్వరం మోటార్ల ద్వారా వచ్చే నీళ్లు. కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్‌లు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెన్, 203 కిలోమీటర్ల టన్నెల్లు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్. ఈ 15 రిజర్వాయర్లలో ఒక రిజర్వాయర్ మల్లన్న సాగర్. ఇది కాళేశ్వరంలో అంతర్భాగము. కాళేశ్వరం కోసం ఖర్చు చేసిన 93 వేల కోట్లలో నిర్మించింది మల్లన్న సాగర్.. కామన్ సెన్స్ లేకుండా మాట్లాడితే ముఖ్యమంత్రి కుర్చీకున్న గౌరవం తగ్గుతుంది రేవంత్ రెడ్డి.. కేసీఆర్ ప్రభుత్వం సాధించిన విజయాలను




కూడా తన విజయంగా రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కేసీఆర్ నోటిఫికేషన్ ఇచ్చి ఎగ్జామ్ పెట్టి ఉద్యోగ నియామక ప్రక్రియ పూర్తి చేస్తే కేవలం కాగితం ఇచ్చి ఈ ఉద్యోగాలు నేను ఇచ్చిన అని చెప్పుకుంటున్నాడు రేవంత్ రెడ్డి.. ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్టు మూడు పంప్ హౌస్‌లు కట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వం. టన్నెల్లు, సబ్‌స్టేషన్లు, కెనాల్స్ పూర్తి చేసింది బీఆర్ఎస్. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి బటన్ నొక్కి సీతారామ ప్రాజెక్టు మేమే నిర్మించినమని చెప్పుకుంటున్నారు.. రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ దగ్గర మీ మంత్రులే నీళ్లు విడుదల చేసి నెత్తి మీద చల్లుకుంటున్నది నిజం కాదా..? అని హరీశ్‌రావు నిలదీశారు.

# సంపాదకీయం

## భారత్ చేయి విడిస్తే అమెరికాకే భారం

భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం అమెరికాకు కలిమి, బలిమి కలిగించేదేకానీ భారమయ్యేది కాదు, కాబోదు. అయినా ప్రపంచ అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని ప్రపంచ పురాతన ప్రజాస్వామిక రాజ్యం ఎందుకు దూరం చేసుకుంటోంది? 1940ల తుదినాళ్లలోను, 1950ల తొలినాళ్లలోను 'చైనాను కోల్పోయింది ఎవరు?' అన్న అంశంపై అమెరికాలో తీవ్ర చర్చ జరిగింది. అక్టోబర్ 1949లో జనచైనా (పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా) ఆవిర్భావం అమెరికా రాజకీయవేత్తలు, శాసన నిర్మాతలను అమితంగా కలవరపరిచింది. మహానాయకుడు మావో నేతృత్వంలో చైనా కమ్యూనిస్టు పార్టీ చాంగ్%-%కై%-%షేక్ నాయకత్వంలోని జాతీయవాద కొమింగ్‌టాంగ్‌ను ఓడించి జనచైనాను నెలకొల్పింది. ఈ పరిణామం కమ్యూనిజంపై ప్రచ్ఛన్నయుద్ధంలో ప్రజాస్వామ్యానికి ఒక వినాశనకర ఓటమిగా, అమెరికా విదేశాంగ విధానం వైఫల్యంగా వాషింగ్టన్ పాలకవర్గాలు భావించాయి. భారత స్వాతంత్ర్య శతాబ్ది (2047) నాటికి, లేదా ఆలోగానే మరొక పరిణామం అమెరికా పాలకవర్గాలలో మరో తీవ్ర అలజడికి కారణమయ్యేందుకు ఆస్కారమున్నది. అమెరికాకు దూరమై, చైనా, రష్యాలకు భారత్ సన్నిహితమవడమే ఆ సంభావ్య పరిణామం. అదే జరిగితే 'భారత్‌ను కోల్పోయింది ఎవరు?' అనే విషయమై అమెరికాలో సంచలనశీల వాదోపవాదాలు జరగడం ఖాయం. భారత్‌తో మైత్రి పెద్దగా ప్రాధాన్యం లేని విషయంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్నారు! ఇది సబబేనా? అమెరికా%-%భారత్ స్నేహబంధం 21వ శతాబ్ది అత్యంత ప్రధానమైన వ్యూహాత్మక భాగస్వామ్యాలలో అగ్రగణ్యమైనది. రక్షణ రంగంలో సహకారం, సాంకేతికతల ఆదాన ప్రదానాల నుంచి పసిఫిక్ మహాసముద్ర తీరస్థ ప్రాంతాలలో శాంతి సుస్థిరతలకు ఇతోధిక కృషి దాకా పరస్పర గౌరవ విశ్వాసాలు, ఉమ్మడి ప్రయోజనాలకు దృఢమైన పునాదులను న్యూఢిల్లీ, వాషింగ్టన్ నిర్మించుకున్నాయి. అయితే ఇప్పుడు ఆ పునాదులు కదిలిపోతున్నాయి. కారణమేమిటి? భారత్‌పై కనీవినీ ఎరుగని రీతిలో ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాలు, భారత్ పట్ల ఆయన ప్రదర్శిస్తున్న తిరస్కారపూరిత వైఖరి. ఇవి ఉభయ దేశాల మధ్య దౌత్య ఘర్షణలకు దారితీస్తున్నాయి. అమెరికాకు ప్రధాన శత్రువు అని భావిస్తున్న చైనాపై 30 శాతం సుంకాలు, ఇతర ఆసియా దేశాలపై 15 నుంచి 20 శాతం సుంకాలు మాత్రమే విధించిన ట్రంప్ భారత్‌పై ఏకంగా 50 శాతం సుంకాలు విధించారు! అమెరికా ప్రజలు సైతం హర్షించని నిర్ణయమిది అనడంలో సందేహం లేదు. పాతికేళ్లుగా భారత్%-%అమెరికా సంబంధాలను నిర్వచించి, నిర్ణయిస్తున్న, నిర్దేశిస్తున్న 'వ్యూహాత్మక భాగస్వామ్యం' ఏమయింది? ట్రంప్ నిర్ణయాలు, చర్యలు దానికి సమాధి తవ్వుతున్నాయి. అయితే ఆ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కాపాడుకుని పెంపొందించుకునేందుకు ఇంకా కాలం మించిపోలేదు %-%వాషింగ్టన్ అభిలషిస్తే. భారత్ పట్ల ఘర్షణాత్మక వైఖరిని అమెరికా విడనాడాల్సిన సమయమాసన్నమయింది. బీటలువారుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పునరుద్ధరించుకుని దృఢతరం చేసుకోవాల్సిన అగత్యం ఎంతైనా ఉన్నది. ఇది ఇరుదేశాల ప్రయోజనాల పరిరక్షణకే కాకుండా ప్రపంచ దేశాల విస్తృత లబ్ధికి కూడా చాలా అవసరం. ఆగస్టు 26%-%27 అర్ధరాత్రి భారతీయ సరకులపై సుంకాలను రెట్టింపు (50 శాతం) చేశారు. అమెరికాకు భారత్ ఎగుమతి చేస్తున్న 8,700 కోట్ల డాలర్ల విలువైన సరుకులలో 4,800 కోట్ల డాలర్ల విలువైన సరుకులపై ఈ సుంకాల పెంపుదల భారం పడింది. జౌళి, బంగారు ఆభరణాలు, ముత్యాలు, చర్మ ఉత్పత్తులు, సముద్ర ఆహారోత్పత్తులు (ముఖ్యంగా రొయ్యలు), ఆటోమొబైల్స్ విడిభాగాల ఎగుమతులు ఈ సుంకాల భారాన్ని భరించవలసివున్నది. ప్రస్తుతానికి ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులను ఈ సుంకాల పెరుగుదల నుంచి మినహాయించారు. భారత్ ఎగుమతులపై అమెరికా సుంకాల పెరుగుదలకు కారణమేమిటి? రష్యా నుంచి చమురు, సహజ వాయువు, సైనిక సామగ్రిని భారత్ కొనుగోలు చేయడమే! ఈ కొనుగోళ్ల నుంచి లభిస్తున్న ఆదాయంతోనే రష్యా, ఉక్రెయిన్‌పై ఎడతెగని యుద్ధం చేయగలుగుతోందని ట్రంప్ ఆరోపిస్తున్నారు. ఈ అభియోగాన్ని న్యూఢిల్లీ తీవ్రంగా ఖండించింది. అదొక నిరాధారమైన ఆరోపణ అని సహేతుకంగా స్పష్టం చేసింది. చైనా తమకంటే చాలా పెద్ద ఎత్తున రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందని, యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా రష్యా నుంచి 6,700 కోట్ల డాలర్ల విలువైన సరుకులు దిగుమతి చేసుకుంటున్నాయని, అయినా చైనా, యూరోపియన్ దేశాలపై అమెరికా అధిక సుంకాలు విధించలేదని భారత్ ఆక్షేపించింది. భారత్‌పైనే వివక్ష ఎందుకు అని ప్రశ్నించింది. ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలు కేవలం ఆర్థిక జరిమానాలు కాదు. అవి రాజకీయ సంకేతాలు. వ్యూహాత్మక స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరిస్తున్నందుకు భారత్‌కు శిక్షగా అమెరికా ఆ ప్రతీకార సుంకాలు విధించిందని న్యూఢిల్లీ అధికార వర్గాలు సునిశ్చితంగా విశ్వసిస్తున్నాయి. ఆ సుంకాల పర్యవసానాలు భారత్‌కు తీవ్ర నష్టదాయకంగా పరిణమించనున్నాయి. అమెరికా విపణిలో భారతీయ సరుకులు పోటీ సామర్థ్యాన్ని కోల్పోనున్నాయి. స్వదేశంలో తిరుపూర్, సూరత్, విశాఖపట్నంలో వేలాది కార్మికులు వీధిన పడవలసే పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా వినియోగదారులు అధిక ధరలు భరించవలసిరావడంతో ఆ దేశ వ్యాపారస్తులు ఇప్పటికే వియత్నాం, ఈక్విడార్, థాయిలాండ్, టర్కీ నుంచి భారతీయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా వివిధ సరుకుల దిగుమతికి ఇప్పటికే ఏర్పాట్లు చేసుకొంటున్నారు. సూరత్‌లో బంగారు ఆభరణాల శ్రామికులు, తిరుపూర్‌లో జౌళి కార్మికులు, విశాఖపట్నంలో రొయ్యల సాగుదారులు

## థాయ్‌లాండ్‌కు కొత్త ఏలిక

పేరుకు ప్రజాస్వామ్యమైనా రాచరిక వ్యవస్థ, దాని విధేయ సైన్యం, రాజ్యాంగ న్యాయస్థానం థాయ్‌లాండ్ రాజకీయాలను తెర వెనకుండి శాసించటం విడనాడలేదు. పర్యవసానంగా రెండేళ్ల వ్యవధిలో మూడో ప్రధాని రంగప్రవేశం చేశారు. ఇటీవల న్యాయస్థానం ఆదేశంతో పదవి నుంచి వైదొలగిన పేటోన్‌టాన్ షినవత్రా స్థానంలో బీజేటీ పార్టీ అధినేత అనుతిన్ చార్న్విరకుల్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆ మధ్య థాయ్‌లాండ్%-%కంబోడియాల సైన్యాల మధ్య నాలుగు రోజులపాటు కొనసాగిన ఘర్షణలు థాయ్‌లాండ్‌లో రాజకీయ దుమారం రేపాయి. ఆ ఘర్షణల్లో ఇరువైపులా 30 మంది మరణించారు. సరిహద్దులపై తలెత్తిన ఈ యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఒత్తిళ్లకు లొంగి ఇరు దేశాలూ విరమించాయి. ఆ వెంటనే థాయ్ జాతీయవాదులు ఆగ్రహోదగ్రులయ్యారు. షినవత్రా తప్పుకోవాలంటూ ఉద్యమం నడిచింది. ఈలోగానే కంబోడియా మాజీ అధినేత హూన్‌సేన్‌తో ఆమె ఫోన్ సంభాషణ లీక్ కావటంతో అంతా తలకిందులైంది. ఈ సంభాషణలో తమ దేశ సైనిక జనరల్‌ను ఆమె తప్పుబట్టడం, వివాదం పరిష్కారానికి చొరవ తీసుకోవాలని హూన్‌సేన్‌ను కోరటం నేరంగా పరిగణించి ఆమె వైదొలగాలంటూ కోర్టు ఆదేశించింది. ప్రధానిగా ఉంటూ, ప్రత్యర్థి దేశానికి చెందిన నాయకుడితో సంభాషించటం, సైనిక జనరల్‌ను కించపరచటం తప్పే అయినా న్యాయస్థానానికి ఏమంత గొప్ప చరిత్ర లేదు. రాచరిక వ్యవస్థకు అనుకూలమైన తీర్పులిస్తూ ఎన్నికైన ప్రభుత్వాలను ఏదో సాకుతో తొలగించి అస్థిరపర్చటం దానికి అలవాటు. అంతేకాదు... రాచరిక అనుకూల నేతలు హత్యలు చేసినా, అవినీతికి పాల్పడినా నిర్దోషులుగా తీర్పునివ్వటం రివాజు. 1932లోనే రాచరిక వ్యవస్థ అంతరించినా అదంతా నామమాత్రం. వ్యవస్థలన్నీ దాని చెప్పుచేతల్లోనే ఉంటాయి. సైనిక కుట్రల ద్వారా లేదా న్యాయస్థానం ద్వారా ప్రభుత్వాలను కూల దోయటం పరిపాటైంది. ఎన్నికైన ఏ ప్రభుత్వమూ పూర్తికాలం అధికారంలో లేదు. ఇందుకు షినవత్రా తండ్రి తక్సిన్ షినవత్రా ఒక్కరే మినహాయింపు. 2001లో అధికారంలోకొచ్చిన తక్సిన్‌ను పదవీకాలం చివర 2006లో సైనిక కుట్ర ద్వారా తొలగించారు. గత ఇరవయ్యేళ్లలో షినవత్రా కుటుంబం రెండు సైనిక కుట్రలనూ, మూడు కోర్టు తీర్పులనూ చవిచూసి మూడు ప్రభుత్వాలను కోల్పోయింది. ఈ రెండు దశాబ్దాల కాలంలో అయిదుగురు ప్రధానులు మారారు. తక్సిన్ ఆధ్వర్యంలోని థాయ్ రక్ థాయ్ పార్టీని 2007లో అయిదేళ్లపాటు నిషేధించారు . అటుతర్వాత ఫ్యు థాయ్ పేరిట మరో పార్టీ స్థాపించారు. ఆయన కుమార్తె పేటోన్‌టాన్ పది నెలలపాటు కూటమి




ప్రభుత్వాన్ని నడిపారు. పార్టీలనూ, అధినేతలనూ నిషేధించటం షినవత్రాతో ఆగిపోలేదు. 2020లో ఫ్యూచర్ ఫార్వర్డ్ పార్టీని, 2023లో మూవ్ ఫార్వర్డ్ పార్టీని ఇదేవిధంగా నిషేధించి ఆ పార్టీ నాయకులు ఎన్నికల్లో పోటీ చేయరాదంటూ ఆంక్షలు విధించారు. ఒకరిద్దరు సీనియర్ నేతలపై దశాబ్దంపాటు ఏ పదవీ చేపట్టరాదని తీర్పులిచ్చారు. నిరుపేదల సంక్షేమాన్ని పట్టించుకుని, వారి జీవితాలను మెరుగుపర్చటానికి ప్రయత్నిస్తే రాచరిక వ్యవస్థకు కడుపుమంట. తక్సిన్ షిన వత్రానైనా, ఇతర అధినేతలనైనా కేవలం ఆ కారణంతోనే ముప్పుతిప్పలు పెట్టారు. 2006లో పదవి నుంచి తప్పించాక తక్సిన్ ప్రవాసానికి వెళ్లి పదిహేడేళ్ల తర్వాత 2023లో స్వదేశానికొచ్చారు. అటుపై అవినీతి, ఇతర నేరాల్లో ఆయన్ను అరెస్టు చేయగా అనారోగ్య కారణం చూపి ఆసుపత్రిలో ఉన్నారు. ఆయన జైలుశిక్ష సక్రమంగా అనుభవించారా లేదా అన్న అంశంపై ఇప్పుడు తీర్పు రాబోతోంది. సైనిక జనరళ్ల నియామకాల్లో ప్రభుత్వ ప్రమేయాన్ని పెంచే ప్రతిపాదనను పేటోన్ టాన్ ప్రభుత్వం పరిశీలించింది. సైన్యం ఒత్తిళ్లతో దాన్ని విరమించుకున్నా ఆమెపై పగబట్టారు. అందుకే ఫోన్లపై నిఘాపెట్టి సాగనంపారు. దేశంలో అస్థిరత అలుము కోవటంతో విదేశీ మదుపుదార్లు 2,300 కోట్ల డాలర్ల మేర వెనక్కు తీసుకున్నారు. అసలే అంతంతమాత్రంగా ఉన్న థాయ్ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి మరింత దిగజారింది. ఇలాంటి స్థితిలో కొత్త ప్రధాని అనుతిన్ దేశాన్ని గట్టెక్కించగలరా... అసలు సైన్యం సక్రమంగా పాలించనిస్తుందా అన్నది వేచిచూడాలి.

### నేడు కాళోజీ జయంతి..

### తెలంగాణ భాషా దినోత్సవం


## మన భాషే మన ఊపిరి



ప్రజాకవి కాళోజీ జన్మదినం ఇయ్యాల, ఈ పర్వదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా జేసుకొని సంబర పడుతున్నం. భాషంటే కేవలం బడుల్లో నేర్చుకునే అక్షరాల గుత్తి గాదు, భాష అంటే జీవన తరీక, మన ఎరుక, మన గుండెచప్పుడు. అందునా మనదైన తెలంగాణ భాషలో ప్రతి పదం ఎనక రైతు చెమట వాసన, కూలి శ్వాస, అమ్మ ప్రేమ, ఈ మట్టి పరిమళం ఉన్నాయి. ఎన్నో ఏండ్లుగా స్వపరిపాలన కోసం చేసిన మన పోరాటానికి కారణమైన ఎన్నో వివక్షల్లో అతి ముఖ్యమైనది మన భాష, యాసల పట్ల నాటి వలస పాలకులు మొదలు ప్రజల వరకూ చేసిన పరాచికాలే. వాటిని తట్టుకోలేని ప్రతీ తెలంగాణావాది హృదయం ఉప్పొంగింది, 'మా భాష ఇదే, మా యాస ఇదే' అని ఎలుగెత్తింది. కానీ, ఆ స్పృహ నేడు ఎంతమందికి మిగిలిందన్నదే ప్రశ్న. ఒకవైపు తమిళ తంబీలు తమిళం దప్ప ఇంకోటి వద్దే వద్దని, చివరకు ఆటోలు, కార్లమీద వేరే భాష కొటేషన్లు గన్పిస్తే ధ్వంసం జేసే దాకా పోతుండ్రు. ఇక మరాఠీలైతే పెద్ద ఉద్యమమే దీసుకొచ్చి భాషనే గాదు, మహారాష్ట్ర మరాఠీలదే అని నానా యాగీ జేత్తుండ్రు. ఇలాంటి అతి మన దగ్గరలేదని సంతోష పడాల్నో.. లేక తెలంగాణ భాష, యాసల పట్ల కనీస స్పృహ కూడా లేదని బాధపడాల్నో సమజ్ గాని సంగతి నేడుంది. మన భాష 'బడి పలుకుల భాష' మాత్రమే కాదు, 'పలుకు బడుల భాష'గా గౌరవం పొందే రోజు రావాలని కాళోజీ ఎంతగానో తపన పడ్డరు. అందుకోసమే తన ప్రతీ రాతల ఆ భాషకు కావ్యగౌరవం దక్కేటట్టు రాసుకొచ్చిండ్రు. కానీ, ఇప్పుడు జరుగుతున్న తంతు, నేటి యువతరం జేస్తున్నది జూస్తుంటే.. ఏమనాల్నో, ఎట్ల సమజ్ జేసుకోవాల్నో అర్థమైతలేదు. పుస్తకాలను చదివే తరం తగ్గి ఇన్‌స్టా రీల్లల్లనే అన్నీ తెలుసుకునే తరం మొదలైంది. ఆ రీల్లల్లనో%ఔ% లేక సోషల్ మీడియా రాతలల్లనో కనిపిస్తున్న భాష మనదే అయినా%ఔ% అందులో వాళ్లు చెప్తున్న సందర్భం 365 రోజుల్లో ఏ పది పదిహేను రోజుల్లో అచ్చే మన దసరా, సంక్రాంతి పండగలప్పుడు తప్ప, మిగిలిన మన జీవితం, మన కల్చర్ ఎంత గొప్పదో చెప్పే ప్రయత్నాలు మాత్రం జరగకపోవుడు బాధను తెప్పిస్తున్నయ్. అందుకే ముందుగా మనం మారుదాం, మన తెలంగాణ భాష ఎంత గొప్పదో%ఔ% తెలంగాణ బిడ్డలమైన మనం అర్థం జేసుకోవాలె. నిజానికి ఆంధ్ర, ఇతర రాష్ట్రాల నుంచి అచ్చి ఈన్నే సెటిలైన ఎంతో మంది పిల్లలు స్వచ్ఛమైన తెలంగాణ భాష మాట్లాడుతున్నరు, తండ్రుల వారసత్వాన్ని మర్చి ఈ నేలతో మమేకమై, మన యాస భాషల్లో గలిసిపోయిండ్రు. ఇక్కడే తరతరాలుగా పుట్టి పెరుగుతున్న మనం, మన పండగలప్పుడు చేసే తంతు కన్నా మన ఇంట్ల మాట్లాడే భాషను ప్రపంచానికి తెలియజెయ్యాలె. అప్పుడే నిజమైన తెలంగాణ భాష బతికి బట్టకడ్తది. మన రాష్ట్రం మనకొచ్చినా%ఔ% మన సినిమా గిదని చెప్పుకొనేలా నిలబడలె. ఎన్ని సందేశాత్మక సినిమాలున్నా%ఔ% కమర్షియల్ హిట్ లేకపోతే ఆటికి గుర్తింపు దక్కనట్టే, సినిమాలు జన బాహుళ్యానికి చేరితేనే నిలబడ్డట్టు అనే భావన చొప్పించిండ్రు. అట్లా ఒక 'బలగం', 'దసరా' వంటి కొన్ని మన తెలంగాణ యాసకు, భాషకు పట్టులా నిలిచిన సినిమాలు ఉన్నప్పటికీ%ఔ% మన యాసను విలనీలకి, కామెడీలకు అంటగట్టి నాడు ఉద్యమంలో మనం ఆరోపించినట్టు ఇంకా నడుస్తనే ఉన్నయ్. ఈ ధోరణి పోవాల్నంటే%ఔ% మల్ల మనమే నడుం బిగించాలె. నాడు ఉద్యమం నడిచినన్ని రోజులు కేవలం మన భయానికి కొంత ఈ ధోరణిని తగ్గించినా%ఔ% గిప్పుడు మల్లా ఆ సంస్కృతి పెరగకుండా మన యాసను, భాషను ఎక్కిరించే సినిమాల్ని దూరం బెట్టాలె. గట్లనే ఇంతకుముందు చెప్పుకొన్నట్టు సోషల్ మీడియాలో మన భాష, యాసల్ని మనమే మంచిగా ప్రమోట్ జేసుకోవాలె. దీనికి ప్రభుత్వం తరపున గూడా ప్రోత్సాహం దొరకాలె. సినిమాల్లోనైనా, టీవీ ప్రోగ్రాంలలోనైనా%ఔ% తెలంగాణ యాసతో కూడిన మంచి భాషతో వచ్చిన వాటికి పన్ను ప్రోత్సాహకాలు, రిబేట్లు ఇయ్యాలె. అప్పుడు మరింతగా మన యాసతో తీయనీకి ముందుకొస్తారు. అలా హిందీని తట్టుకొని నిలబడ్డ భోజ్‌పురిలాగా మనదైన తెలంగాణ భాష, యాసలతో తెలంగాణ ఇండస్ట్రీ డెవలప్ అయితది. అదే నిజమైన తెలంగాణ భాషా దినోత్సవంగా కాళోజీని యాజ్జేసుకోవడమే కాదు, ఆచరించినట్టయితది. ఇక స్వపరిపాలనలో ప్రభుత్వాలపరంగా గత దశాబ్దం దాటి రెండో దశాబ్దిలోకి అడుగుపెట్టినం. గతంలో భాష కోసం కొంత తపన గనవడ్డది. కాళోజీ సంస్మరణార్థం కోట్ల రూపాయలతో స్మృతి కేంద్రం నిర్మాణం, తెలంగాణ సాహిత్య అకాడమీ ఏర్పాటు చేసి మాండలిక సాహిత్యానికి పెద్దపీట వేయడం, అవార్డులు అందించడం, ప్రపంచ సభలు నిర్వహించడం, కొన్ని పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ కవులు రాసిన మాండలిక సాహిత్యాన్ని పాఠాలుగా చేర్చడం జరిగినా%ఔ% దాని కొనసాగింపు జరుగుతున్నట్టు అనిపిస్తలేదు. మనదైన సంస్కృతిని, అందులో భాగమైన ఆచార వ్యవహారాలు, ఆటిని ముందుకు తీస్కెల్లే భాష, యాసల పట్ల ముఖ్యంగా ప్రభుత్వానికే ఎక్కువ శ్రద్ధుండాలె. కానీ, దురదృష్టవశాత్తు నేటి ప్రభుత్వం ఆ దిశగా ఇష్టపడ్డట్టు అనిపిస్తలేదు. కేవలం పేర్లు మార్చుడు తప్ప అందులో ఉన్న ఔచిత్యాన్ని ఒంటబట్టించుకొన్నట్టు లేదు. ఈ కృషి జరగకపోతే%ఔ% కొట్లాడి సాధించుకున్న రాష్ట్రం మరో సొంత పీడనలో చిక్కుకున్నట్టే. మన భాష, యాసలతో ప్రభుత్వం ప్రతీ పథకాన్ని ప్రచారం జేసుకోవాలె. ముఖ్యంగా ఇంగ్లీష్ మీడియం చదువులు పెరుగుతున్నా%ఔ% భాషగా ఉన్న సిలబస్లనన్నా మన తెలంగాణ యాసతో నింపాలె. ఒకటో తరగతి నుంచి డిగ్రీ దాక ఉన్న తెలుగు సిలబస్లనన్నా%ఔ% తెలంగాణ మాండలిక రచనలు, మన కవులు, కళాకారుల గురించే తెలియజేయాలె. ఇక జీవోలు, ప్రభుత్వ గెజిట్లూ ఎక్కడ వీలైతే అక్కడ తెలంగాణ భాషను ఎంతమేరకు తేగలమో అధ్యయనం జేసి, తెలంగాణ భాషను వ్యవహారికం నుంచి అధికారిక వ్యవహారికంలోకి తేవాలె. ఒకవైపు త్రిభాషా విధానం తెస్తున్న కేంద్రం మీద తమిళనాడు మొదలు అనేక రాష్ట్రాలు తిరగబడుతుంటే%ఔ% మనదగ్గర ఎందుకో మౌనంగున్నరు. సరే ఇండ్ల మంచీచెడులు ఎలా ఉన్నా%ఔ% తెలంగాణ భాషను బతికించుకోవడానికి ఏదో కాళోజీ పుట్టినరోజున ప్రభుత్వం ఏవో ఇన్ని కార్యక్రమాలు చేసి చేతులు దులుపుకొంటే మాత్రం యావత్ తెలంగాణ సమాజానికి, మన సంస్కృతీ వైభవాలకు, ఆచార వ్యవహారాలకు, మొత్తంగా యాస, భాషలతోనే షురువైన మన అస్తిత్వానికి తీరని ద్రోహమే అవుతుంది. అందుకే పాలకులు మొదలు ప్రజల దాకా భాష పట్ల ప్రేమను తెచ్చుకోవాలె. దాన్ని కాపాడనీకి మన జీవన విధానమే మార్చుకోవాలె.

## రేవంత్ కోసం ఒక థియరీ

రాజకీయాలలో ఒక థియరీ ఉన్నది. ముఖ్యంగా కొత్తగా పరిపాలనను చేపట్టిన వారి కోసం. ఇంగ్లీషులో ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ ది బెస్ట్ ఇంప్రెషన్ అన్నట్టుగానే కొత్తగా అధికారానికి వచ్చినవారి పరిపాలన గురించి ప్రజలకు తొలి దశలో ఒక అభిప్రాయం ఏర్పడుతుంది. అది ఒకసారి ఏర్పడి స్థిరపడిపోతే ఇక తర్వాతి కాలంలో మారటం అసాధ్యం కాకున్నా చాలా కష్టం. ఎంతో కొంత మంచి పనులు చేసినా సరే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అటువంటి పరిస్థితి దాదాపు సమీపించినట్టు కనిపిస్తున్నది. ఇక్కడ కొన్ని ప్రశ్నలున్నాయి. ప్రజలకు ఒక అభిప్రాయం ఏర్పడే తొలిదశ అంటే ఎంతకాలం? ఆ దశలో పరిపాలనాపరంగా ఏమి జరిగితే, లేదా జరగనట్టయితే ఎటువంటి అభిప్రాయాలు ఏర్పడుతాయి? ఆ అభిప్రాయాలు అదే పద్ధతిలో ఎంతకాలం కొనసాగితే స్థిరపడుతాయి? అన్నవి ఒక విధమైన ప్రశ్నలు. అవి తర్వాతి కాలంలో మారటం, మారకపోవటం దేనిపై ఆధారపడి ఉంటుంది? మారితే, లేదా మారకపోతే జరిగేదేమిటి? అన్నవి మరోవిధమైన ప్రశ్నలు. అసలు అభిప్రాయాలు ఏర్పడటం, ఏర్పడకపోవటమన్నది సమాజంలో ఏ వర్గాలకు జరిగితే అది లెక్కించదగినది అవుతుంది? అభిప్రాయాలు అన్ని వర్గాలవి ఒకేవిధంగా ఉంటాయా లేక వేర్వేరు విధాలుగానా? అన్నది మూడవ తరహా ప్రశ్నలు. ఇన్ని రకాల ప్రశ్నలను చూసి కొంత అయోమయం అనిపించవచ్చు. కానీ అలాంటిదేమీ లేదు. వాటిని నెమ్మదిగా, ఒక్కొక్కటిగా మళ్లీ చదవండి. తర్వాత ఒక్కొక్కటిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అన్వయించి చూడండి. ఒక సగటు పౌరునిగా మీ వైపు నుంచి. అట్లానే, మీ చుట్టూ గల సమాజాన్ని చూస్తూ, వారి మాటలు వింటుండేవారిగా వారి వైపు నుంచి. అప్పుడు ఈ ప్రశ్నలకు మీరే సమాధానాలు చెప్పగలరు. అవే ప్రశ్నలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అద్దంలో చూసుకుంటూ తనకు తాను వేసుకున్నట్టయితే, సమాధానాలు ఆయనకు కూడా తెలుస్తాయి. మిగిలినవారి సంగతి ఎట్లున్నా, పాలిస్తున్నది, మరికొంత కాలం పాలించవలసింది తను అయినందున ఆయన ఆ పని చేయటం మంచిది. ఆయన ఆ పని చేసినా లేకున్నా, తన పార్టీని గెలిపించి తను ముఖ్యమంత్రి కావటానికి బాధ్యులైన వారిగా ప్రజలు ఆ పని చేయకతప్పదు. స్థూలంగా చూసినప్పుడు తొలిదశ అనే మాటకు వేర్వేరు వారు 100 రోజుల నుంచి ఏడాది దాకా అనే నిర్వచనాలు చెప్తారు. సంప్రదాయికంగా ఇచ్చే హనీమూన్ కాలం మూడు మాసాల నుంచి 100 రోజులు. తర్వాత అది ఆరు మాసాలకు పెరిగింది. ఇంకొంత కాలానికి, పరిపాలన సంతృప్తికరంగా లేని స్థితి కనిపించినప్పుడు, పాలకపక్షం వారు తమంతట తామే ఆ గడువును ఏడాదికి పెంచుకున్నారు. అసంతృప్తి చెందిన ప్రజలతో,



విమర్శకులతో, ప్రతిపక్షాలతో 'అయ్యో, ఒక ఏడాదైనా ఆగలేరా?' అనసాగారు. అందుకు సమర్థనగా, గత ప్రభుత్వం ఆర్థికవ్యవస్థను, పరిపాలనను, ఇంకా అన్నింటినీ కుప్ప గూల్చిపోయిందని, కనుక తాము సంతృప్తికరంగా పాలించటం సాధ్యపడటం లేదని ఎదురు వాదనలు సైతం చేయటం మొదలుపెట్టారు. ఈ రకరకాల వాదనలలోని మంచి చెడులను అట్లుంచితే, ఏడాదికాలం సైతం గడిచిపోయిన తర్వాత మాత్రం వారు మౌనం వహించారు. ఏడాది ఏం సరిపోతుంది, రెండేండ్లు కావాలి, మూడేండ్లు కావాలనటం లేదు. ఆ మాట వారికి తట్టలేదో, మరేమైనా కారణమో తెలియదు. కేంద్రంలో కాంగ్రెస్, బీజేపీల మధ్య ఇటువంటి క్రీడ ఎప్పుడూ ఉన్నదే. మూడు నెలలు, వంద రోజులు, ఏడాదికి ఏమొచ్చె, అయిదేండ్లు గడిచినా అవే మాటలు వినిపించేవి. అంతెందుకు, కొద్దిరోజుల క్రితం ప్రధానమంత్రి మోదీ ఏమన్నారో చూడండి. జీఎస్టీ స్లాబ్‌లను నాలుగు నుంచి రెండు తగ్గించిన తర్వాత, పన్నుల వ్యవస్థను కాంగ్రెస్ అధ్వాన్నం చేసి పోయిందన్నారు. నిజమైతే కావచ్చు. కానీ, కాంగ్రెస్ పాలన ముగిసి స్వయంగా తాను అధికారానికి వచ్చి 11 సంవత్సరాలైంది. ఈ కొత్త స్లాబులు సృష్టించింది తానే. లోగడ వాజపేయి నాయకత్వాన బీజేపీ ఏడేండ్లు రాజ్యం చేసింది. కాంగ్రెస్ కూడా తాము ఏలుబడి చేసినప్పుడు ఇదే పనిచేసింది. అందువల్ల రేవంత్ రెడ్డి తమ పార్టీతో పాటు, తనను వ్యక్తిగతంగా అభిమానించే నరేంద్ర మోదీ నుంచి ప్రేరణ పొంది, తెలంగాణ ప్రజలకు, మేమొచ్చి ఇంకా ఐదేండ్లయినా కాలేదు గదా, తర్వాత తిరిగి అధికారమివ్వండి, అప్పుడు గొప్పగా పాలించి తీరుతామని హామీ ఇవ్వవచ్చు. అప్పుడు ముఖ్యమంత్రి నిర్వచనం ప్రకారం మొత్తం ఐదేండ్లూ తొలిదశ అవుతుంది. కాని ప్రజలకు తమ నిర్వచనాలు తమకుంటాయి. ఆ విధంగా చూసినా, ఇప్పుడు ఏడాది గడిచిన తర్వాత ప్రభుత్వం కొత్త గడవులేమీ మాట్లాడక మౌనంగా ఉండటాన్ని చూసినా, ఇక అన్ని గడువులు అందరివైపు నుంచీ ముగిసిపోయినట్టు భావించవలసి ఉంటుంది. ప్రభుత్వం ఏర్పడి 2023 డిసెంబర్‌లో గనుక అప్పటినుంచి ఏడాది 2024 డిసెంబర్‌లో అయినందున, ఆ తర్వాత మరో ఎనిమిది నెలలు పూర్తయ్యాయి. ఇక తక్కిన ప్రశ్నలకు వద్దాము. ఈ తొలిదశలో జరిగినదీ, జరగనిదీ గమనించి, అనుభవించిన ప్రజలకు తీవ్రమైన అసంతృప్తి ఏర్పడింది. ఏడాదికి ముందే ఏర్పడసాగిన అసంతృప్తి ఇప్పుడు రెండేండ్లు కావస్తుండగా స్థిరపడిపోయినట్టు కనిపిస్తున్నది. అది రాగలకాలంలో మారవచ్చునా లేదా అనే కీలకమైన ప్రశ్న ఒకటుంది. ప్రజల అభిప్రాయాలు ఎప్పుడూ శిలాశాసనం వంటివి కాదు. కనుక అసలు మారవని చెప్పలేము. అయితే అది దేనిపై ఆధారపడి జరుగుతుంది? లేదా జరుగదు? ఒక మాటలో చెప్పాలంటే, మలిదశ పాలన అద్భుతంగా సాగి ప్రజలను పూర్తిగా సంతృప్తి పరిచి, తొలిదశ అసంతృప్తిని మరిచిపోయేట్టు చేయగలిగితే అప్పుడు మారుతుంది. లేకుంటే మారదు సరికదా వెనుకటి అభిప్రాయం మరింత కఠినమవుతుంది. అప్పుడు పర్యవసానాలేమిటో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఇక ఏ వర్గాల అభిప్రాయాలన్నది ముఖ్యమైన ప్రశ్న. తెలంగాణలో ప్రధానమైన వర్గాలు రైతాంగం, వ్యవసాయరంగంపై ఆధారపడిన గ్రామీణ వృత్తులవారు, చిన్నా, పెద్ద వ్యాపారులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువతరం, పట్టణ ప్రాంతాల పనిపాటల వారు, గ్రామాల, పట్టణాల కూలీలు, స్వయం ఉపాధి వారు, మహిళలు, వృద్ధులు.

## క్రీడల్లో నారాయణ స్కూల్ విద్యార్థులు ప్రతిభ



అక్షర విజేత చిలకలూరిపేట : స్కూల్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియ ఆంధ్ర ప్రదేశ్ వారు నిర్వహించిన 13వ సౌత్ జోన్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ క్రికెట్ అండ్ త్రోబాల్ సెలక్షన్ లో నారాయణ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచి ఆంధ్ర ప్రదేశ్ టీం కి సెలెక్ట్ అయినారు . స్థానిక చిలకలూరిపేట లో యార్కర్ క్లబ్ జరిగిన టీం సెలక్షన్లో నారాయణ విద్యార్థులు అండర్ 17 బాలుర విభాగంలో పూజిత్ ,విద్యానందన్, వాహబ్జానీ, అండర్ 14 బాలుర విభాగంలో జైత్రు ,జితేష్, నరేష్ ,హేం సాయి కిరణ్, క్రికెట్ టీం కి సెలెక్ట్ అయినారు . అలాగే త్రో బాల్ అండర్ 17 బాలికల విభాగంలో కార్తిక, ప్రియా ,దక్షిత మరియు అండర్ 14 బాలికల విభాగంలో జాహ్నవి ,సునీత, సోమవారం నాడు నారాయణ స్కూల్లో అభినందన సభ ఏర్పాటు చేసి స్కూల్ ప్రిన్సిపాల్ కె శేషగిరిరావు మాట్లాడుతూ నారాయణ స్కూలులో ఎడ్యుకేషన్ తో పాటు గేమ్స్ కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు అనటానికి ఇదొక నిదర్శనం అలాగే విద్యతోపాటు ఆటల్లో కూడా రాణించి విద్యార్థులను అభినందించారు. ఈనెల 13 నుండి తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగేసౌత్ జోన్ లో కూడా రాణించాలని కోరారు . ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ ఏజీఎం లక్ష్మారెడ్డి ,కోఆర్డినేటర్ భద్రారెడ్డి , స్కూలు ఏవో స్వామి , పిఈటి కృపారావు , ఉపాధ్యాయ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు .

## సూరపు రాజుపేట మరియు బిళ్ళనందూరు రెవిన్యూ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం....

**వ్యవసాయ శాఖ ఏడిఏ చంద్రశేఖర్.**




అక్షర విజేత కోటనందూరు : కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం సురపురాజుపేట మరియు బిల్లనందూరు రెవిన్యూ గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుని డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జె..చంద్రశేఖరు మాట్లాడుతూ వరి సాగు చేసే రైతులు అందరూ అవసరం ఉన్న వరకు మాత్రమే యూరియా వాడాలి అని చెప్పారు. అదికంగా ఎరువులు వాడటం వలన ఉపయోగం ఉండదు మరియు పంట తెగుళ్ల బారిన పడుతుంది అని చెప్పటం జరిగింది అలాగే యూరియా రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచమని చెప్పారు.అలాగే ఈ కార్యక్రమం లో డ్రోన్ కోసం రైతులకు వివరించడం జరిగింది. అలాగే డ్రోన్ డెమో కూడా రైతులందలకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు జగ్గ అప్పారావు , సురేష్ , వి హెచ్ ఏ లు శ్రీలేఖ, బంగార్రాజు మరియు గ్రామ నాయకులు శ్రీరామ్మూర్తి మరియు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పై ప్రతిపక్ష వై ఎస్ ఆర్ సి పి అనవసర రాద్ధాంతం చేస్తోంది

**జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు**



అక్షర విజేత మంగళగిరి : యూరియా సమస్య ఉందంటూ వైఎస్ఆర్సిపి నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే సూపర్ సిక్స్ హామీలలో 90% అమలు చేసిందని తెలిపారు. మిగిలిన హామీలను కూడా అమలు చేసేందుకు సమాయత్తం అవుతోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ ల మంత్రి నారా లోకేష్ లు ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టారని పేర్కొన్నారు. 25 లక్షల రూపాయల ఆరోగ్య బీమా పాలసీ అద్భుతమైనదని ప్రశంసించారు. వీటన్నింటిని ఓర్చుకోలేని ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి ఏం చేయాలో అర్థం కాక, అబద్ధాలను ప్రచారం చేస్తోందని వీటన్నింటినీ రైతులు, ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. యూరియా రైతులకు సక్రమంగా అందుతుందని ఇది గ్రహించి వైఎస్ఆర్సిపి నేతలు తప్పుడు ప్రచారం చేయటం మానుకోవాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

## ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమము...

**ఫిజియోతెరపిస్ట్ డాక్టర్ సందీప్.**



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం తొండంగి భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం మంగళవారం జరిగినది. ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సందీప్ 20మంది చిన్నారులకు అవసరమగు పలు రకాలు వ్యాయామాలు చిన్నారుల చేత చేయించారు. కేంద్రం లోనేర్చుకునే విద్యను ఇంటి వద్ద చేయటం వలన అంగవైకల్యం తగ్గించవచ్చా అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ బి1 ఎస్.కె బాబ్జి విజిట్ చేశారు. చిన్నారుల తల్లిదండ్రులను ఇంటివద్ద చేయు వ్యాయామాలు పౌష్టికాహారా లపై ఆరా తీశారు . మండలంలో మిగిలినవారు ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు నాగేశ్వరరావు, జగన్నాధ రావు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎంపీడీవోకు గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల విన్నపములు...



అక్షర విజేత కోటనందూరు.: జకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు ఎంపీడీవో కు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు విన్నపము పత్రము మంగళవారం అందజేశారు.ప్రొహిబేషన్ పీరియడ్ 9 నెలల ఆలస్యం వాటికి 2 నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలి. అక్టోబర్ 2 కి 6 ఇయర్స్ సర్వీస్ కంప్లీట్ అవుతుంది ప్రమోషన్స్ లేవు,డబల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలి.పీరియాడికల్ ఇంక్రిమెంట్. డిప్యూటేషన్ వేసిన వాళ్ళకి టిఏ %డ% డిఏ అలవెన్సులు. ప్రభుత్వ సర్వీస్ కి టెక్నికల్ ఎక్విప్మెంట్స్. ప్రభుత్వం పై వాటి ఉసే ఎత్తడం లేదు ఆర్థిక భారం అని అంటున్నారు. డిపార్ట్మెంట్ వారిగా నిర్దిష్ట జాబ్ చార్ట్ లేదు , ప్రాపర్ సర్వీస్ మెయింటెన్స్ లేదు. అవసరానికి నీ సెలవు నువ్వు వినియోగించుకోవాలి అనిన పి ఎస్ నుండి మీ హెచ్ ఓ డి వరకు 5/6 మంది నీ బ్రతిమలాడాలి బిమల్టిపుల్ బోసిసంటార్గెట్ బేస్డ్ కాకుండా క్వాలిటీ వర్క్ చేయించాలి. సర్వేలకి, సర్వీసులకు సచివాలయం ఉద్యోగులు మనవాళ్ళు , ప్రమోషన్స్ కి ఇంక్రిమెంట్స్ కి పరాయివాళ్ళు బి ప్రభుత్వ ఉద్యోగులలో సచివాలయ ఉద్యోగులు వేరయా రోజుకో సర్వే పేరుతో వాలంటీర్ వలె ట్రీట్ చేస్తున్నారు అని సెల్ఫ్ రెస్పెక్ట్ అని స్టేటస్ లు పెడుతున్నారు బి ఏరోజయితే నీ డిపార్ట్మెంట్ పని పక్కన పెట్టీ నిన్ను వాలెంటీర్ వలె సర్వేలు, పెన్షన్ పంపిణీలు చేయమన్నారో ఆరోజు వంచన లేకుండా నిరాకరించి వుంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. సెల్ఫ్ రెస్పెక్ట్ కావాలని స్టేటస్ పెడితేనో,అర్థిస్తేనో ఆత్మగౌరవం రాదు.... నీ ఉద్యోగ గౌరవాన్ని ఆత్మాహుతి చేసే పనుల్ని నిరాకరిస్తే వస్తుంది.పి4 సర్వే వద్దు హౌస్ హోల్డ్ సర్వే ముద్దు అన్నట్లు, ఈ సర్వే చేయము ఇంకో సర్వే చేస్తాము అంటున్నారు,,, ఏ రాయి అయితే ఏంటి పన్ను ఉడగొట్టుకోవడానికి నాలుగు రోజులు నల్ల బ్యాడ్జిలు ధరించి ఫోటోలు ప్రచారాలు చేసి ఐదోరోజు యధావిధిగా కొనసాగితే ఏం ప్రయోజనం మనికి రావలిసిన బెనిఫిట్స్ మనకి దక్కాల్సిన ఆత్మగౌరవం వాటికోసం మనం ఏమి చేస్తే వస్తాయి.

## భూమికి భూమి ప్యాకేజీ లో భాగంగా జీలుగుమిల్లి మండలంలో భూముల కోసం అన్వేషణ

**స్పెషల్ డిప్యూటీ కలెక్టర్- చంద్రశేఖర్**



అక్షర విజేత జీలుగుమిల్లి : ఏజెన్సీ ప్రాంతంలో నిర్వాసితుల కోసం జీలుగుమిల్లి మండలంలో భూముల కోసం అన్వేషిస్తున్నట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చింతూరు చంద్రశేఖర్ చెప్పారు. స్వర్ణ వారి గూడెం పంచాయతీలోని పాములు వారి గూడెం, కమ్మ గూడెం, దిబ్బగూడెం పంచాయతీలోని పలు గ్రామాలలో రైతుల నుండి భూమిని తీసుకోవడం కోసం భూములను అన్వేషిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా ప్యాకేజీ తో పాటు మెరుగైన రేటు ఇవ్వడానికి అనుకూలంగా ఉందని అని చెప్పారు. మండలంలో మరో రెండు వేల ఎకరాల కోసం బృందాలు తిరుగుతున్నాయని ఆయన చెప్పారు. గిరిజనేతరులు ఎవరైనా తమ భూములు ఇవ్వడానికి ముందుకు వస్తే భూములు పరిశీలించి, సర్వే నిర్వహించి అవార్డు ప్రకటిస్తామని చెప్పారు. ఇప్పటికే మండలంలో 40 ఎకరాలు రైతులు ముందుకొచ్చి ఇచ్చారని చెప్పారు. ఫల సాయం చే భూములైన, నిరుపయోగంగా ఉన్న భూములైన, రైతులు సాగు చేసుకుంటున్నా భూములైన తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుత ప్యాకేజీ ఆశాజనకంగా ఉందని సద్వినియోగం చేసుకోవాలని అని చెప్పారు. మధ్యవర్తుల ద్వారా కాకుండా నేరుగానే రెవెన్యూ సిబ్బందితో చెప్పి సంప్రదించాలని ఆయన కోరారు. స్థానిక రైతులు వీఆర్వోలకు సమాచారం ఇచ్చినట్లయితే తక్షణమే తమ బృందం పరిశీలన చేస్తుందని చెప్పారు. ఏజెన్సీలో మరో అవకాశం రాకపోవచ్చునని ప్రస్తుతం ఉన్న అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. ఈయన వెంట తోట వీరస్వామి స్పెషల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఏలూరు, సిహెచ్ వెంకటరమణ ఏలూరు సర్వేయర్, కే రాంబాబు వీఆర్వో, చంద్రశేఖర్ వీఆర్ఏలు ఉన్నారు.

## ఘనంగా అఖండ అన్న సమారాధన





అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో ( పెంటపాడు) : తాడేపల్లి గూడెం నియోజ కవర్గం పెంటపాడు మండలం అల్లంపురం లోని టిబిఆర్ సైనిక్ స్కూల్లో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రులు ముగింపు సందర్భంగా మంగళవారం అఖండ అన్న సమారాధన నిర్వహించారు. అలంపురం పరిసర గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా టి.బి.ఆర్ సంస్థల చైర్మన్ భోగేశ్వరరావు మాట్లాడుతూ అన్ని దానాలు కన్నా అన్నదానం మిన్న అని అన్న సమారాధనలో వేలాదిమంది పాల్గొనడం హర్షణీయమన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సేవా కార్యక్రమాల్ని విస్తృతంగా కొనసాగిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో పద్మావతి, సీఈవో రవి కిరణ్, విశాలాక్షి జనసేన నాయకులు బొలిశెట్టి రాజేష్, తోటరాజ, నీలపాల దినేష్ సైనిక్ స్కూల్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేటలో వైసిపి నేత దగ్గుపల్లి సాయి హౌస్ అరెస్టు



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట : రైతు పోరు బాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసనలు చేపట్టాలని వైఎస్ఆర్సిపి అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు అపార్టీ జిల్లా అధికార ప్రతినిధి దుగ్గుపల్లి సాయిని స్థానిక పోలీసులు మంగళవారం తన స్వగృహం వద్ద హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా వైసిపి నేత దగ్గుపల్లి సాయి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో రైతులకు ప్రభుత్వం సకాలంలో ఎరువులు సరఫరా చేయకుండా ఇబ్బంది పెడుతుందన్నారు. సీఎం చంద్రబాబు రైతులకు ఎరువులు ఇవ్వలేదు సరి కదా తమ తప్పులను సమర్థించుకోవడానికి వైసిపి నాయకులపై కక్షపూర్వక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రైతులకు సకాలంలో ఎరువులు సరఫరా చేయని ప్రభుత్వాన్ని గద్దె దించడానికి రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కొప్పిశెట్టి మోహన్,లావేటి సన్యాసిరావు,ఎస్.కె సలీం,పాలేపల్లి బుచ్చినాగు,గుల్ల నాగు, జొన్నకూటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు(బుధవారం) కోటనందూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం....

అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం నేడు(బుధవారం) కోటనందూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం ఉదయం 10:30 గంటలకు మండల అధ్యక్షులు ఎల్ శ్రీనివాస్ అధ్యక్షతన ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశం మందిరం నందు నిర్వహించబడినట్లు ఎంపీడీవో వెంకటనారాయణ తెలిపారు. ఈసమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష మరియు అధ్యక్షుల వారిచే ప్రతిపాదించిన ఇతర అంశములు జరుగును. ఈ సమావేశానికి అందరూ మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, గ్రామ సర్పంచులు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో వెంకటనారాయణ తెలిపారు.

## పేట ప్రభుత్వ ఆసుపత్రికి నూతన 108 ప్రారంభం




అక్షర విజేత చిలకలూరిపేట : చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునిక సౌకర్యాలు కలిగిన కొత్త 108 అంబులెన్స్ ప్రారంభమైంది. ఈ అంబులెన్స్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ టి. శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ అంబులెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంబులెన్స్ అందుబాటులోకి రావడానికి సహకరించిన మాజీ మంత్రి శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావుకు, అలాగే జిల్లా, రాష్ట్ర అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కొత్త అంబులెన్స్‌లోని అధునాతన పరికరాలు అత్యవసర పరిస్థితుల్లో రోగులకు సకాలంలో చికిత్స అందించడానికి సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## జస్ట్ బేక్ నూతన కేక్ షోరూం ప్రారంభం



అక్షర విజేత మంగళగిరి: మంగళగిరి నగర పరిధిలో జస్ట్ బేక్ అనే ఆధునిక బేకరీ షోరూమ్‌ను కోటపాటి శ్రీనివాసరెడ్డి, సతీమణి కనకదుర్గ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యాపార వర్గాలు, పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రొప్రైటర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా 40 రకాల ప్రత్యేక కేకులు, 30 రకాల స్నాక్స్‌ను ఆకర్షణీయమైన కొత్త డిజైన్లతో తయారు చేసి అందించనున్నట్లు తెలిపారు. జస్ట్ బేక్ లో డిజైనర్ కేక్ ప్రత్యేకమైనదిగా మధుసూదన్ రెడ్డి తెలిపారు. ప్రతి సందర్భానికీ తగ్గట్టుగా ప్రత్యేక కేక్ డిజైన్లను ఆర్డర్ మేరకు సిద్ధం చేసే సదుపాయం కూడా కల్పిస్తున్నామని ఆయన వివరించారు.అలాగే వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన పదార్థాలతో తయారీ జరుగుతుందని,ఆధునిక బేకరీ ఉత్పత్తులు మంగళగిరి ప్రజలకు మరింత కొత్త రుచులను పరిచయం చేయబోతున్నామని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో 230 బ్రాంచ్ లు ఉన్నట్లు మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ వాసులు జస్ట్ బేక్ ప్రారంభం మంగళగిరిలో కొత్త రుచుల అనుభవాన్ని అందిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జస్ట్ బేక్ బ్రాంచ్ పార్ట్నర్ మన్నేటి రాధాకృష్ణ, జస్ట్ బేక్ కంపెనీ బిజినెస్ హెడ్ తాడి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంటకోటలో వైసిపి నేత చిక్కాల హౌస్ అరెస్ట్



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా గల ఆర్డిఓ కార్యాలయం వద్ద రైతు పోరుబాట చేపట్టాలన్న వైఎస్ఆర్సిపి ఇచ్చిన పిలుపు మేరకు అనకాపల్లిలో జరిగే ఆందోళన కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న రాష్ట్ర వైసిపి కార్యదర్శి చిక్కాల రామారావును ముందస్తుగా స్థానిక పోలీసులు పెంటకోటలో హౌస్ అరెస్ట్ చేశారు. ధర్నాలో పాల్గొనేందుకు అనకాపల్లి ఆర్డీవో కార్యాలయానికి మంగళవారం తెల్లవారుజామున బయలుదేరిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావును పాయకరావుపేట పోలీసులు అడ్డుకున్నారు. ఈ ఉదయం 5 గంటలకు పెంటకోటలోని ఆయన స్వగృహానికి చేరుకున్న ఎస్ఐ సీలా సన్యాసిరావు,ఎఎస్ఐ జెర్రిపోతుల గోవిందరావు లు వైసిపి నేత రామారావును హౌస్ అరెస్టు చేశారు. ఇందులో భాగంగా వైఎస్సార్సిపి మండల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు (దొంగబాబు) ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పలువురు వైసిపి నాయకులు సర్పంచ్ లు ఎంపిటిసిలు సహా ఆ శ్రేణులతో కలిసి కలసి అనకాపల్లి ఆర్డీవో కార్యాలయంలో జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొలిశెట్టి కృషి ప్రశంసనీయం

**కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ**



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం): నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కృషి ప్రశంసనీయమని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి నిమిత్తం ఢిల్లీ పర్యటన ఉన్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ను ఆయన తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి వర్మ మాట్లాడుతూ అభివృద్ధి పట్ల శ్రీనివాస్ నిబద్ధత కృషి నిజంగా ప్రశంసనీయమని ప్రజల కోసం ఆయన చూపుతున్న అంకితభావం భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. సమావేశంలో బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ, బిజెపి పశ్చిమగోదావరి జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అక్రమాలకు తావులేదు

**జనసేన నాయకులు**



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం): స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గంలో అక్రమాలకు అవినీతికి తావు లేదని జనసేన నాయకులు స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడారు. ప్రముఖ కాంట్రాక్టర్ కాళ్ళ గోపికృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో సోషల్ మీడియాలో ఒక ఛానల్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. వివిధ నిర్మాణాల విషయంలో ప్రజలకు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇషిత అందుబాటులో ఉంచేందుకు అధికారుల ద్వారా శాసనసభ్యులు ఇసుక నిల్వలు ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. ఇసుక కాంట్రాక్టు తీసుకున్న నాటి నుంచి ఇప్పటివరకు ఇటువంటి విక్రయాలు జరగలేదని ఈ కాంట్రాక్ట్ వల్ల ప్రస్తుతం నష్టాలు ఉన్నామని ఆయన ఆవేద వ్యక్తం చేశారు. వాస్తవాలు తీసుకోకుండా ప్రచారం చేయడం సరికాదన్నారు. ఇటువంటి అనైతిక వార్తలను ప్రచారం చేసే వారిని మీడియాకు దూరంగా ఉంచాలని అయినా అభిప్రాయపడ్డారు. సమావేశంలో జనసేన నాయకులు నీలపాల దినేష్ యాదవ్, మద్దాల మణికుమార్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సమస్యల వెల్లువ..



అక్షర విజేత చిలకలూరిపేట : చిలకలూరిపేట పురపాలక సంఘం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడివేడిగా జరిగింది.ఈ సమావేశంలో 30వ వార్డు కౌన్సిలర్ షేక్ ఖాజా భాను మాట్లాడుతూ తన పరిధిలోని సమస్యలను ప్రస్తావించారు.మా వార్డులోని 50వ మరియు 57వ బ్లాకులలో రెండు కుళాయిల కనెక్షన్లను సరి చేయమని తాను మున్సిపల్ అధికారులను వందల సార్లు కోరానని తెలిపారు. ఈ సమస్యపై చైర్మన్‌కు కూడా వందల సార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు ప్రతి కనెక్షన్‌కు రూ.2 వేలు కట్టమంటున్నారని, అంత డబ్బు తమ వార్డు ప్రజలు ఎక్కడి నుంచి తీసుకురావాలని ప్రశ్నించారు.దీనిపై స్పందించిన డి ఈ ఆన్‌లైన్‌లో జరిపే సర్వేలో బకాయిలు ఉన్నట్లు చూపిస్తుందని,పాత బకాయిలు ఉంటే వాటిని చెల్లించాల్సిందేనని అన్నారు.దీనికి కౌన్సిలర్ బదులిస్తూ, బకాయిలు కాదని, తాము మొదట కుళాయిల కనెక్షన్లను సరి చేయమని వందల సార్లు అడిగామని తెలిపారు.ఇప్పుడు కొత్త కనెక్షన్‌లకు రూ.10 వేలు కట్టమంటున్నారని, అది ఎందుకు కట్టాలని ప్రశ్నించారు. మామూలుగా కుళాయి కనెక్షన్‌కు రూ.10 వేలు ఉండదని,కొత్తగా వేసుకునే వారికే ఈ ధర వర్తిస్తుందని, తాము ముందుగానే అడిగినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు. నిబంధనల ప్రకారం రూ.10 వేలు లేదా రూ.20 వేలు చెల్లించాల్సిందేనని, ఆన్‌లైన్‌లో కూడా అదే నమోదు అవుతుందని స్పష్టం చేశారు.కానీ కౌన్సిలర్,తమ కుళాయిలను క్రమబద్ధీకరించమని (రెగ్యులరైజ్) వందల సార్లు అడిగినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని పునరుద్ఘాటించారు.



# అంగన్వాడి పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

### ఐసీడీఎస్ అధికారి రాజేశ్వరి



అక్షర విజేత మంత్రాలయం : మంత్రాలయం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి రాజేశ్వరి దేవి తెలిపారు. కౌతాళం,కోసిగి, పెద్దకడుబూరు, మంత్రాలయం మండలంలో మొత్తం 8 అంగన్వాడీ హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి 17వ తేదీ సాయంత్రం లోపల అర్హత కలిగిన అభ్యర్థులు సీడీపీఓ, ఐసీడీఎస్ ప్రాజెక్టు మంత్రాలయం కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# పల్నాడులో "అన్నదాత పోరు"

### రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్న నేపథ్యం లో అక్రమంగా జరుగుతున్న యూరియా బ్లాక్ మార్కెట్‌పై పల్నాడు జిల్లా నరసరావుపేట లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "అన్నదాత పోరు" కార్యక్రమం నిర్వహించారు.



అక్షర విజేత నరసరావుపేట : ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి విడదల రజిని ,మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,బొల్లా బ్రహ్మనాయుడు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట లో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్ డీ ఓ కి విన తిపత్రం సమర్పించారు. "రైతులకు సమయానికి ఎరువులు అందించాలి. బ్లాక్ మార్కెట్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. యూరియా పంపిణీలో అవినీతిని అరికట్టాలి" అంటూ వినతిపత్రంలో పేర్కొన్నారు.

# ఆర్ఎస్ఎస్ నుంచి.. మంత్రిగా.. గవర్నర్‌గా ఉపరాష్ట్రపతి వరకు.. రాధాకృష్ణన్ ప్రస్థానం సాగిందీలా..!



భారతదేశ 15వ ఉప రాష్ట్రపతిగా చంద్రపురం పొన్నుసామి రాధాకృష్ణన్ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. ఇండి కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డిపై ఆయన విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు లభించగా.. సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు మాత్రమే లభించాయి. 15 ఓట్లు చెల్లలేదు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో 98.4 శాతం పోలింగ్ నమోదయ్యింది. రాజ్యసభ జనరల్ సెక్రటరీ పిసి మోదీ ఉప రాష్ట్రపతి ఎన్నికల ఫలితాన్ని ప్రకటించారు. భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ) అభ్యర్థి సి.పి. రాధాకృష్ణన్ విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, ప్రతిపక్ష అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మొత్తం 767 ఓట్లు పోలయ్యాయి. 752 చెల్లుబాటు కాగా, 15 చెల్లలేదు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు మంగళవారం (సెప్టెంబర్ 9) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పార్లమెంట్ హౌస్ లో ఓటింగ్ జరిగింది. మొత్తం 768 మంది ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. లోక్ సభ, రాజ్యసభతో సహా భారత పార్లమెంటులో మొత్తం 788 ఎంపీలు ఉన్నారు. ప్రస్తుతం ఉభయ సభల్లో 7 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ విధంగా, మొత్తం 781 ఎంపీలు ఓటు వేయాల్సి వచ్చింది. అందులో 13 మంది ఓటింగ్ లో పాల్గొనలేదు. వారిలో, బీఆర్ఎస్ నుండి నలుగురు, బీజేడీ నుండి ఏడు మంది, అకాలీదళ్ నుండి ఒకరు, ఒక స్వతంత్ర ఎంపీ ఓటు వేయలేదు. ఎన్డీఏ నుండి 427 మంది ఎంపీలు ఓటు వేశారు. రాజ్యసభ జనరల్ సెక్రటరీ పిసి మోదీ ఉప రాష్ట్రపతి ఎన్నికల ఫలితాన్ని ప్రకటించారు. ఆరోగ్య కారణాల వల్ల జగదీప్ ధంఖర్ తన పదవికి రాజీనామా చేయడంతో జూలై 21, 2025 నుండి ఉపరాష్ట్రపతి పదవి ఖాళీగా ఉంది. జగదీప్ ధన్‌కడ్ రాజీనామా తరువాత బీజేపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించారు. సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్నుసామి రాధాకృష్ణన్. అక్టోబర్ 20 , 1957లో తమిళనాడులోని తిరుప్పూర్‌లో జన్మించారు. 1985 నవంబర్ 25న, రాధాకృష్ణన్ ఆర్. సుమతిని వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు. జూలై 31, 2025 వరకు మహారాష్ట్ర 24వ గవర్నర్‌గా పనిచేశారు. ఆయన %చీణూ% ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడానికి ముందు వరకు. దీనికి ముందు, ఆయన ఫిబ్రవరి 2023 నుండి జూలై 2024 వరకు జార?ండ్ గవర్నర్‌గా పనిచేశారు. మార్చి-జూలై 2024 మధ్య, ఆయన తెలంగాణ గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు కూడా నిర్వహించారు. రాధాకృష్ణన్ గతంలో జార?ండ్, తెలంగాణ, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా పనిచేశారు. కోయంబత్తూరు నుండి రెండుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు రాధాకృష్ణన్. తూత్తుకుడిలోని చిదంబరం కాలేజ్ నుంచి బీబీఏ డిగ్రీని పొందారు. 16 సంవత్సరాల వయస్సు లోనే రాధాకృష్ణన్ %=ూ%తో పాటు భారతీయ జనసంఘ్ లాంటి సంస్థలతో ఆయనకు అనుబంధం ఏర్పడింది. రాధాకృష్ణన్ 1974లో భారతీయ జనతా పార్టీ పూర్వీకులైన భారతీయ జనసంఘ్ రాష్ట్ర కమిటీ సభ్యుడయ్యాడు. జనసంఘ్‌లో చేరడానికి ముందు, ఆయన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)లో చేరాడు. 1996లో, రాధాకృష్ణన్ తమిళనాడులోని బీజేపీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆ తర్వాత 1998లో కోయంబత్తూర్ నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999లో రెండోసారి తిరిగి ఎన్నికయ్యారు. తన ఎంపీ పదవీకాలంలో, ఆయన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. ప్రభుత్వ రంగ సంస్థల కోసం పార్లమెంటరీ కమిటీ ఆర్థికంపై సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా కూడా ఉన్నారు. రాధాకృష్ణన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ కుంభకోణాన్ని దర్యాప్తు చేసే పార్లమెంటరీ ప్రత్యేక కమిటీలో కూడా సభ్యుడుగా ఉన్నారు. 2004 నుండి 2007 వరకు, రాధాకృష్ణన్ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. 93 రోజుల పాటు కొనసాగిన ఆయన, 19 వేల కిలోమీటర్ల 'రథయాత్ర'కు కూడా నాయకత్వం వహించారు. జనంలో ఒక్కడిగా కోయంబత్తూరు వాజ్‌పాయిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. 2004లో %ూ×ూణవీఖ%తో బీజేపీ పొత్తులో ఆయన కీలక పాత్ర పోషించారు. రాధాకృష్ణన్ 2016 నుండి 2020 వరకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని కొచ్చిలోని కాయిర్ బోర్డుకు ఛైర్మన్‌గా నియమితులయ్యారు. నాలుగు సంవత్సరాలు ఆ పదవిలో ఉన్నారు. ఆయన పదవీకాలంలో, భారతదేశం నుండి కాయిర్ ఎగుమతులు ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయి రూ. 2,532 కోట్లకు చేరుకున్నాయి. 2020 నుండి 2022 వరకు ఆయన బీజేపీ కేరళకు అఖిల భారత ఇన్‌చార్జ్‌గా కూడా ఉన్నారు.

# జగన్ కు తెలిసింది విషప్రచారం..

# చంద్రబాబుది ఆచరణాత్మక విధానం : ప్రత్తిపాటి

అక్షర విజేత చిలకలూరిపేట : జగన్ .. వైసీపీనేతలు ఉనికికోసమే లేని సమస్యలు ఉన్నట్టు మాట్లాడుతున్నారు. పీపీపీ విధానం లేకుండా ప్రపంచంలో ఎక్కడైనా అభివృద్ధి జరుగుతుందా? రాష్ట్రంలో ఎరువల కొరత జగన్.. ఆయన అవినీతి మీడియా సృష్టే సూపర్ సిక్స్ పథకాలు కంటే సూపర్ హిట్ సభ రెట్టింపు విజయవంతమవుతుంది. అనంతపురంలో నేడు జరిగే ప్రభుత్వ బహిరంగసభ ఏర్పాట్లు పరిశీలించిన మాజీమంత్రి ప్రత్తిపాటి. 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చానని చెప్పుకుంటున్న జగన్.. వాటిని సకాలంలో పూర్తిచేసి పేదవిద్యార్థులకు ఎందుకు వైద్యవిద్యను అందుబాటులోకి తీసుకురాలేకపోయారో సమాధానం చెప్పాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం అనేది ప్రపంచవ్యాప్తంగా అన్నిరంగాల్లో ఉందని, ఆ విధానం లేకుండా ఏ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయో జగన్ చెప్పాలన్నారు. సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ విజయోత్సవ సభా నిర్వహణలో భాగంగా ప్రత్తిపాటి ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించారు. సభను విజయవంతం చేయడంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ప్రత్తిపాటి, అనంతరం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస, మంత్రులు పయ్యావుల కేశవ్, సవిత, సత్యకుమార్, చిప్ విప్ జీ.వి. ఆంజనేయులు మరియు ఎమ్మెల్యే లతో కలిసి అనంతపురం సమీపంలోని ఇంద్రప్రస్థనగర్లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం తాడిపత్రి శాసనసభ్యులు జే.సి. అస్మిత్ రెడ్డి నీ, ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఏలూరి సాంబశివరావు, అరిమల్ల రాధాకృష్ణ, లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు గారితో కలిసి జనసమీకరణ ఏర్పాట్లు చర్చించారు.





### మెడికల్ కాలేజీలపై డబ్బాలు కొట్టుకోవడమే తప్ప జగన్ చేసిందేమీ లేదు..

జగన్ కేవలం దోపిడీ కోసమే వైద్య కళాశాలలను తీసుకొచ్చినట్టు ఉందన్న ప్రత్తిపాటి.. నిజంగా రాష్ట్ర వైద్యరంగాన్ని బలోపేతం చేయాలనే ఆలోచన ఆయనకుంటే కళాశాలలు నిర్మించేవాడన్నారు. మెడికల్ కాలేజీలపై డబ్బాలు కొట్టుకోవడం తప్ప ఐదేళ్లలో జగన్ చేసిందేమీ లేదన్నారు. జగన్ ది ప్రచార ఆర్భాటమైతే.. చంద్రబాబుది ఆచరణాత్మక విధానమని ప్రత్తిపాటి తెలిపారు. ప్రైవేట్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్ని కూటమిప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. జగన్ కు తెలిసింది విషప్రచారమేనని, వైసీపీ విధానాలతో విసుగెత్తే ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఎంతగా విజయవంతం అయ్యాయో, సూపర్ హిట్ బహిరంగసభ అంతకు రెట్టింపు విజయవంతమవుతుందని ప్రత్తిపాటి చెప్పారు. 15 నెలల్లో ప్రజలకు చేసిన మంచిని చెప్పుకోవడానికే తమ ప్రభుత్వం సూపర్ హిట్ సభ నిర్వహిస్తోందన్నారు. జగన్ లా పరదాల మాటున, నాలుగ్గోడల మధ్యన కూర్చుని ప్రజల్ని ఏమార్చడం తమ నాయకుడికి తెలియదని, ప్రజల్లోకి వెళ్లి వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ వారి ఆలోచనలు పంచుకుంటున్న నాయకుడిగా చంద్రబాబు కొత్త చరిత్ర సృష్టిస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ చేసిన విధ్వంసంతో పాటు ఎన్నోకష్టాలు, ఇబ్బందులు, సవాళ్లున్నా కూడా చంద్రబాబు ఇన్ని పథకాలు ఎలా అమలుచేస్తున్నారా అని ప్రజలే ఆశ్చర్యపోతున్నారన్నారు.

### రూ.10 లక్షలకోట్ల పెట్టుబడులు రావడం.. ఆ ఫలాలుప్రజలకు అందడం సామాన్య విషయం కాదు

పెట్టుబడుల ఆకర్షణలో ప్రపంచమంతా రాష్ట్రంవైపు చూసే పరిస్థితి వచ్చిందని, అందుకు కారణం పారిశ్రామికవేత్తల్లో చంద్రబాబు పట్ల ఉన్న విశ్వసనీయత, నమ్మకమేనని ప్రత్తిపాటి తెలిపారు. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రానుండటం..వాటి ఫలితాలు ప్రజలకు అందడం సామాన్య విషయం కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు విధ్వంసం .. ప్రజలు ఛీ కొట్టాక విషప్రచారమే లక్ష్యంగా వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తోందన్నారు. తమను ప్రజలు మర్చిపోయారని గ్రహించే వైసీపీనేతలు, జగన్ ఉనికికోసం లేని సమస్యలపై నానాయాగీ చేస్తోందన్నారు. రాష్ట్రంలో సరిపడా యూరియా నిల్వలున్నా, కేంద్రం నుంచి సరఫరా అవతున్నా .. ఎరువల కొరత అంటూ జగన్, ఆయన అవినీతి మీడియా కట్టుకథలు అల్లుతోందని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు.





# మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సన్మానాలపై మాటల యుద్ధం

అక్షర విజేత చిలకలూరిపేట : స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడివేడిగా జరిగింది. ఈ సమావేశంలో పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి సన్మానాలపై ప్రశ్నించగా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని స్పందిస్తూ వారి మధ్య మాటల యుద్ధం జరిగింది. సన్మానాలపై కౌన్సిలర్ ప్రశ్న సమావేశంలో మాట్లాడిన కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, "సన్మానాలు మనకు అవసరమా?" అని ప్రశ్నించారు. ఈ డబ్బులు పెట్టి అభివృద్ధి పనులు చేయొచ్చు కదా అని అభిప్రాయపడ్డారు. ఉదాహరణకు, రూ. 50 వేల విలువైన రెండు విద్యుత్ మోటార్లను కొనుగోలు చేయడం మంచిదని సూచించారు.కౌన్సిలర్ పార్వతి 30,000, ఇంకో 50,000, అలాంటివి ఐదూ కొనిపించినా మంచిది" అంటూ తమ డిమాండ్‌ను వినిపించారు.సన్మానాలు చివరిలో చేయవచ్చని, మొదట అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

### చైర్మన్ షేక్ రఫాని స్పందన...

కౌన్సిలర్ వ్యాఖ్యలకు స్పందించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, "కౌన్సిల్‌కు కీర్తి ప్రతిష్టలు, మంచి విధానం కావాలి" అని అన్నారు.



కోవిడ్ సమయంలో డాక్టర్లు చేసిన సేవలను గుర్తు చేస్తూ,వారికి సన్మానం చేయడం తప్పా అని ప్రశ్నించారు. "ఆ రోజు బిల్లు కట్టారు సర్, 50 లక్షలు కట్టారు కదా" అంటూ బేరింగ్ మౌలాలిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. దీనిపై కౌన్సిలర్, "ఇప్పుడు ఎక్కడ వస్తువు అక్కడ పెట్టుకొని మీరు" అని బదులిచ్చారు.



### తీర్మానంపై భిన్నాభిప్రాయాలు

మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఈ తీర్మానాన్ని ఆమోదించడం లేదు అని స్పష్టం చేశారు. అయితే, కౌన్సిలర్ మౌలాలి, ఈ తీర్మానం అక్కర్లేదు సార్, మనకింత మాటలు అక్కర్లేదు అని అన్నారు. చివరికి, చైర్మన్ ఈ విషయంపై, నేను వ్యక్తిగతంగా చేసుకుంటాను అని చెప్పి చర్చకు ముగింపు పలికారు.

# పేట పంచాయతీలో దర్జాగా కబ్జాలు

### పబ్లిక్ స్థలాలలో శాశ్వత కట్టడాలు
### కళ్ళప్పగించి చూస్తున్న
### పరిపాలన అధికారులు
### కోట్లాది రూపాయల విలువైన పబ్లిక్ స్థలాలు కైంకర్యానికి
### గురవుతున్నా నిర్లప్తంగా నాయకులు

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట : పట్టణంలో శాశ్వత కట్టడాలకు నిలువెత్తు నిదర్శనంగా పబ్లిక్ స్థలాలలో షెడ్లు సహా పునాదులు దర్శనమిస్తున్నా పట్టించుకోనే నాధుడే కురువయ్యారన్న విమర్శలు పట్టణ వాసుల నుంచి వెల్లు వెత్తుతున్నాయి. వందల కోట్ల రూపాయల విలువగల పంచాయతీ పబ్లిక్ స్థలాలు స్వార్థపరుల చేతిలో మగ్గిపోతున్నా అటు పాలకులు,ఇటు పరిపాలనా అధికారులు కన్నెత్తి కూడా చూడలేదంటే ఇక్కడి పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో ఎవరైనా ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇక పంచాయతీ పబ్లిక్ స్థలాల దురాక్రమణల పర్వం కదా కమామిషు లోకి వస్తే, పట్టణంలోని పంచాయతీ పాత భవనం వెనుక వైపు గల కురిమెళ్ళ లేఔట్ లో సుమారు కోటి రూపాయల విలువగల 500 గజాలలో ఒక ప్రజా ప్రతినిధి పిల్లర్ల తో వేసిన పునాది నేటికీ నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తున్నా అటు అధికారులు,పాలకులు కానీ కనీసం కన్నెత్తి కూడా చూడలేదంటే ఇక్కడి పరిస్థితి ఎంత అనాధగా ఉందో ఎవరైనా ఇట్టే అర్థం చేసుకోవచ్చు. పబ్లిక్ స్థలాల దురాక్రమణతో పాటు అందులో పక్కా పునాది నిర్మించినప్పటికీ నేటికీ దాన్ని తొలగించ లేదంటే పబ్లిక్ స్థలాల పరిరక్షణ పట్ల పరిపాలనా అధికార యంత్రాంగానికి ఎంత శ్రద్ధ ఉందో వేరే చెప్పనక్కర్లేదు.ఇక్కడి రాజు గారి బీడులో సర్వే నెంబర్ 176లో గల పాత లేఅవుట్లో పంచాయతీకి పది శాతం రావలసిన 92 సెంట్లు స్థలం మాయం కావడం పట్ల పట్టణవాసులు ఒకింత విస్మయానికి గురవుతున్నారు. అలాగే రాజుగారి బీడు లో సర్వే నెంబర్లు 75, 76 లో గల 1.80 ఎకరాల్లో వాడపల్లి కృష్ణంరాజు 2010లో లేఅవుట్ వేసి పంచాయితీ అనుమతులు పొందారు. అందులో పంచాయతీకి కేటాయించవలసిన పది శాతం అంటే సుమారు 18 సెంట్లు( 872 గజాలు) పంచాయతీకి కేటాయించారు. అందులో 61 నంబర్ ప్లాట్ లో 250 గజాలు, 62 వ ప్లాట్లో 213 గజాలు,63 నెంబర్ల ప్లాట్లులో 253 గజాలు పంచాయతీకి కేటాయించారు. ఇందులో 61 నెంబర్ ప్లాట్ లో సాయిబాబా ఆలయ నిర్మాణానికి పంచాయతీ పెద్దలు కేటాయించగా అక్కడ సాయిబాబా గుడి నిర్మాణం జరుగుతుంది. ఇక 62, 63 నెంబర్లు గల ప్లాట్లు ఖాళీగా ఉండిపోవడంతో ఆ స్థలాలను కొంతమంది పరుల దురాక్రమనకు గురయ్యాయి.ఈ స్థలాల దురాక్రమణ విషయమై 2011లో అప్పటి పంచాయతీ కార్యదర్శి ఎలమంచిలి న్యాయస్థానంలో కేసు నమోదు చేయగా 2019లో ఈ మూడు స్థలాలు పంచాయతీ ఆస్తిగా పేర్కొంటూ అప్పటి ఎలమంచిలి సివిల్ కోర్టు జడ్జి తీర్పు చెప్పారు. తీర్పు వచ్చేనాటికే 62 నెంబర్ గల 213 గజాలలో ఉత్తర దక్షిణం వైపులా పట్టణానికి చెందిన ఒక వ్యక్తి పక్కా షెడ్ ల నిర్మాణం చేపట్టారు. పంచాయతీకి అనుకూలంగా కోర్టు తీర్పు వచ్చి ఆరేళ్లు గడుస్తున్నా పంచాయతీ పాలకులు, పాలనాధికారులు నేటికీ అందులో ఉన్న షెడ్లను తొలగించ లేదంటే ఈ పంచాయతీకి పట్టిన దౌర్భాగ్యం ఏంటో ఇక్కడి పరిస్థితిని చూసినవారికి ఎవరికైనా అర్థం కాక తప్పదు. కేవలం ఇవి మాత్రమే కాకుండా పట్టణంలో స్వార్థపరుల కబంధ హస్తాలలో మగ్గిపోతున్న కోట్లాది రూపాయల విలువైన పబ్లిక్ స్థలాల పరిరక్షణపై దృష్టి సారించాలని పట్టణవాసులు కోరుతున్నారు. దీనిపై నియోజకవర్గ పుట్టింటి ఆడపడుచు, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పూర్తిస్థాయిలో దృష్టి సారించి దురాక్రమణకు గురైన వందలాది కోట్ల విలువగల పంచాయతీ పబ్లిక్ స్థలాలపై ప్రత్యేక పరిశోధన బృందం ( ఎస్ఐటి) ఏర్పాటు చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.దీనిపై హోం మంత్రి అనిత ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే!









# గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకే

# ఆది కర్మయోగి అభయాన్ కార్యక్రమం - శాప్ డైరెక్టర్ జగదీశ్వరి

అక్షర విజేత / బుట్టాయగూడెం: పోలవరం మండలం లోని చేగొండపల్లి, కొండ్రుకోట, గడ్డపల్లి, వింజరం, తూటిగుంట గ్రామాలలో ఆది కర్మయోగి అభయాన్ కార్యక్రమాన్ని సర్పంచ్ సీతారామలక్ష్మి అధ్యక్షతన , అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాప్ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలని, అంతిమ లబ్ధిదారునికి మేలు చేకూర్చాలన్నదే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని జగదీశ్వరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ ఎంపీడీవో ఎల్ రవి కుమార్ మాట్లాడుతూ అధికారులు ఇంటింటికి తిరుగుతూ వారికి కావలసిన





సదుపాయాలను నివేదిక రూపంలో పై అధికారులకు సమర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ తులసి , వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, పంచాయతీ సిబ్బంది మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# నో కాస్ట్ ఈఎంఐలో నిజమెంత? పండగ ఆఫర్లలో షాపింగ్ చేసేవారికి ఈ జాగ్రత్తలు మస్ట్!

పండుగ సీజన్ వస్తే చాలు, ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్లు ఆఫర్ల వర్షం కురిపిస్తాయి. వాటిలో వినియోగదారులను ఎక్కువగా ఆకట్టుకునేది 'నో కాస్ట్ ఈఎంఐ' ఆఫర్. పేరుకు మాత్రమే 'నో కాస్ట్' అని ఉంటుందా, నిజంగా దీనిలో ఎలాంటి వడ్డీ, అదనపు ఖర్చులు ఉండవా? బయటకు ఉచితంగా కనిపించే ఈ పథకం వెనుక ఉన్న అసలు నిజాలు ఇప్పుడు తెలుసుకుందాం.పండుగ కాలంలో అమ్మకాలను పెంచడానికి అనేక సంస్థలు, ఆన్‌లైన్ వ్యాపార వేదికలు నో కాస్ట్ ఈఎంఐ ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. ఈ పథకం కస్టమర్ల ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నట్లు కనిపించినా, నిజానికి ఇది పరోక్ష ఖర్చులకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి సంస్థలు పండుగ అమ్మకాలను ప్రారంభించాయి. ఈ రెండు సంస్థలు పోటీపడి కస్టమర్లకు భారీ డిస్కౌంట్లలో వస్తువులను అమ్ముతున్నాయి. అదనంగా, నో కాస్ట్ ఈఎంఐ పేరుతో నెలవారీ వాయిదాలలో కొనుగోలు చేసేవారికి వడ్డీ వసూలు చేయమని ప్రకటిస్తున్నాయి. ఇది కస్టమర్లకు నిజంగా లాభమా అని తెలుసుకుందాం.'నో కాస్ట్ ఈఎంఐ' నిజ స్వరూపంసాధారణంగా ఒక వస్తువును కొన్నప్పుడు వడ్డీ లేకుండా నెలవారీ వాయిదా వసూలు చేసే పథకమే నో కాస్ట్ ఈఎంఐ. అంటే, మనం కొనే వస్తువుల ధరను వాయిదాలుగా విభజించి చెల్లించవచ్చు. దీనికి ప్రత్యేకంగా వడ్డీ ఏదీ వసూలు చేయరు. కానీ, ఇలా కొనడం ఎల్లప్పుడూ లాభదాయకం కాదు. వడ్డీ వసూలు చేయమని చెప్పే సంస్థలు వస్తువుల ధరను పెంచవచ్చు. అలాగే, ప్రాసెసింగ్ ఫీజు, జీఎస్టీ వంటి అదనపు ఛార్జీలు వసూలు చేయవచ్చు.పరోక్ష ఛార్జీల సమస్యఈ విషయమై ఆర్థిక నిపుణులు మాట్లాడుతూ, నో కాస్ట్ ఈఎంఐ పథకాలు తరచుగా అనవసరమైన వస్తువులను కొనడానికి ప్రేరేపిస్తాయి. వాయిదా భారం తగ్గుతుందని భావించి, మనం అదనంగా వస్తువులు కొంటాం. ఇది దీర్ఘకాలంలో మన పొదుపును ప్రభావితం చేయడంతోపాటు ఆర్థిక సమస్యలను కలిగిస్తుంది. నిజానికి, ఉచిత రుణం అనేది ఏదీ లేదు. విక్రేతలు వడ్డీని భరించి, కస్టమర్లకు వడ్డీ రహిత




నెలవారీ వాయిదా చెల్లింపు అవకాశాన్ని ఇస్తారు. కానీ, దానికి బదులుగా ఇతర మార్గాలలో ఆ మొత్తాన్ని వసూలు చేస్తారు. ఇది ఒక ప్రమోషనల్ ప్లాన్ మాత్రమే అని నిపుణులు చెప్పారు.వస్తువులు కొనే ముందు గమనించాల్సినవిమీరు వస్తువులు కొనే ముందు మీరు ఎంచుకునే నెలవారీ వాయిదా పథకం మీ ఆదాయానికి సరిపోతుందో లేదో చూడాలి. అది మీ నెలవారీ ఖర్చులను ప్రభావితం చేయకూడదు. కొన్ని పథకాలలో ఒక నిర్దిష్ట కాలానికి మాత్రమే వడ్డీ లేకుండా ఉంటుంది. ఆ తర్వాత వడ్డీ వసూలు చేస్తారు. దీనిని ముందుగానే సరిచూసుకోవాలి. ప్రతి నో కాస్ట్ నెలవారీ వాయిదా పథకంలో ఉన్న నిబంధనలను జాగ్రత్తగా చదివి, మొత్తం ఖర్చును లెక్కించాలి.

# రైలు ప్రయాణికులకు గొప్ప శుభవార్త.. దీపావళికి అదిరిపోయే బహుమతి..

రైల్వేల ప్రకారం, ప్రస్తుతం ఈ మార్గంలో నడుస్తున్న రాజధాని, ఇతర రైళ్లు ఈ ప్రయాణాన్ని పూర్తి చేయడానికి 13 నుండి 17 గంటలు పడుతుంది. కొన్నిసార్లు సాంకేతిక లోపాలు లేదా ఇతర కారణాల వల్ల ఈ సమయం కూడా పెరుగుతుంది. వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఈ సమయం తగ్గుతుందని చెబుతున్నారు. ఈ రైలు వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ గరిష్ట వేగం గంటకు 180 కి.మీ. రైలు ప్రయాణికులకు శుభవార్త.. ఈ దీపావళికి ఇండియన్ రైల్వే మీరు మరో బహుమతి ఇవ్వబోతోంది. యావత్ దేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ దీపావళి నాటికి ప్రారంభం కానుంది. ఢిల్లీ నుంచి భోపాల్, అహ్మదాబాద్, పాట్నా మార్గాల్లో రైళ్లు నడుస్తాయి. తొలిసారిగా స్లీపర్ కోచ్‌లతో రాత్రిపూట ప్రయాణం మరింత సౌకర్యంగా ఉండనుంది. ఢిల్లీ-పాట్నా రూట్‌లో ప్రయాణ సమయం 13-17 గంటల నుంచి కేవలం 11.30 గంటలకు తగ్గనుంది. ఈ రైలు గరిష్టంగా గంటకు 180 కి.మీ వేగంతో నడపడం ద్వారా సుదూర ప్రయాణ సమయాన్ని సగానికి తగ్గిస్తుంది. వందే భారత్ స్లీపర్ రైలు మార్గం: కామారెడ్డిలో విష సర్పాల సంచారం..! ఎలా పడగ విప్పి చూస్తున్నాయంటేరైల్వేల ప్రకారం, ప్రస్తుతం ఈ మార్గంలో నడుస్తున్న రాజధాని, ఇతర రైళ్లు ఈ ప్రయాణాన్ని పూర్తి చేయడానికి 13 నుండి 17 గంటలు పడుతుంది. కొన్నిసార్లు సాంకేతిక లోపాలు లేదా ఇతర కారణాల వల్ల ఈ సమయం కూడా పెరుగుతుంది. వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఈ సమయం తగ్గుతుందని చెబుతున్నారు. ఈ రైలు వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ గరిష్ట వేగం గంటకు 180 కి.మీ. ఇది ఇతర సుదూర సర్వీసుల కంటే వేగంగా ప్రయాణించేలా చేస్తుంది. దీని కారణంగా ఇది ఇతర రైళ్ల కంటే వేగంగా తన ప్రయాణాన్ని పూర్తి చేయగలదు. దీపావళికి ముందు దీనిని ట్రాక్‌పై ఉంచుతామని చెబుతున్నారు. దీని కారణంగా పండుగల సమయంలో ఢిల్లీ నుండి పూర్వాంచల్, బీహార్‌కు వెళ్లే ప్రజలు ప్రయాణించడానికి అదనపు రైలు అందుబాటులోకి రానుంది. రైలును తయారు చేసింది:రైల్వేల ప్రకారం, ఈ రైలును భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ (%దీజుమీ%) తయారు చేసింది. %దీజుమీ% దీనిని భారతీయ రైల్వేల ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారు



చేసింది. ఈ రైలులో  కెమెరాలు, సెన్సార్ గేట్లు, %ాజుణ% సమాచార స్క్రీన్‌లు, ఫైర్ సేఫ్టీ వ్యవస్థ, ఆన్-బోర్డ్ ప్రకటనలు వంటి ఆధునిక భద్రత, సౌకర్యాలు ఉంటాయి. దీని లోపలి భాగం విమానాన్ని తలపిస్తుంది. తద్వారా ప్రయాణీకులకు గొప్ప అనుభవం లభిస్తుంది. రాజధాని రైలు కంటే వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ టికెట్ ధర 10 నుండి 15శాతం ఎక్కువగా ఉంటుంది. దీనిపై రైల్వే అధికారులు మాట్లాడుతూ, ఈ రైలు రాజధాని కంటే సౌకర్యవంతంగా ఉంటుందని చెబుతున్నారు. తక్కువ సమయం, మెరుగైన సౌకర్యాల కారణంగా రైలు టికెట్ ధర ఎక్కువగా ఉందని అధికారులు పేర్కొన్నారు.. అంతేకాకుండా, విమాన ప్రయాణం కంటే ఇది మంచి ఎంపిక కూడా అంటున్నారు.

# ఆన్‌లైన్ షాపింగ్‌లో క్రెడిట్ కార్డు వాడుతున్నారా? అయితే ఇవి తప్పక తెలుసుకోండి!


మీ ఖాతాపై నిఘా ఉంచండి. అలాగే క్రమమైన వ్యవధిలో దాన్ని తనిఖీ చేస్తూ ఉండండి. దీంతో ఏదైనా అక్రమ లావాదేవీలు జరిగితే దానికి సంబంధించిన సమాచారం తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోగలుగుతారు. ఖాతాకు సంబంధించిన ఏదైనా అనుమానాస్పద..ప్రస్తుతం సైబర్ నేరాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ప్రతిరోజూ ఒకరిని డిజిటల్‌గా అరెస్టు చేసి, ఒకరి వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం, ఖాతాల డబ్బు విత్‌డ్రా చేయడం వంటి కేసులు ప్రతిరోజూ వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం. ఒక చిన్న పొరపాటు మీకు చాలా నష్టాన్ని కలిగిస్తుంది. మీరు కష్టపడి సంపాదించిన డబ్బు సైబర్ నేరస్థులకు చేరుతుంది. ఈ రోజు మనం క్రెడిట్ కార్డ్‌తో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేటప్పుడు చాలా విషయాలు తెలుసుకోవాలి.ఇది కూడా చదవండి: %జశీఎఎతీశీఖఎష్ట్ర%: మీ ఇంట్లో బొద్దింకలు పెరిగిపోతున్నాయా? ఈ ట్రిక్స్ పాటిస్తే అస్సలు ఉండవు!నమ్మకమైన సైట్ల నుండి మాత్రమే షాపింగ్ చేయండి:మెట్రో స్టేషన్‌లోకి అతిపెద్ద అరుదైన బల్లి.. హడలిపోయిన ప్రయాణికులుఎల్లప్పుడూ విశ్వసనీయ సైట్ల నుండి మాత్రమే షాపింగ్ చేయాలని గుర్తించుకోండి. ఈరోజుల్లో సైబర్ మోసగాళ్లు కూడా ఇలాంటి పేర్లతో ఉన్న సైట్ల ద్వారా ప్రజలను మభ్యపెడుతున్నారు. అటువంటి పరిస్థితిలో మీరు నిజమైన వెబ్‌సైట్ నుండి షాపింగ్ చేస్తున్నారని ఎల్లప్పుడూ నిర్ధారించుకోండి.ఇది కూడా చదవండి: %వీవ్‌తీశీ క్ష్ఖఅశీఅ%: మెట్రో స్టేషన్‌లోకి అతిపెద్ద అరుదైన బల్లి.. హడలిపోయిన ప్రయాణికులుమీరు మొదటిసారిగా వెబ్‌సైట్ నుండి షాపింగ్ చేస్తుంటే, ఖచ్చితంగా దాని గురించి పరిశోధన చేయండి. ఇంటర్నెట్‌కి వెళ్లి దాని రివ్యూలను చదవండి. ఏదైనా వెబ్‌సైట్ చాలా ప్రతికూల సమీక్షలను పొందినట్లయితే, దాని నుండి షాపింగ్ చేయకుండా ఉండండి. ఇలా చేయడం ద్వారా మీరు సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా కాపాడుకుంటారు.అనేక ఆన్‌లైన్ రిటైలర్లు రెండు-కారకాల ప్రమాణీకరణను అందిస్తారు. ఇది చాలా ముఖ్యమైనది. పాస్‌వర్డ్ కాకుండా, మీ ఖాతాను సురక్షితంగా ఉంచుకోవడానికి మీరు మరొక మార్గాన్ని పొందుతారు. అటువంటి పరిస్థితిలో మీ పాస్‌వర్డ్ ఎవరికైనా తెలిసినప్పటికీ, సందేశం లేదా మెయిల్‌లో వచ్చిన ధృవీకరణ కోడ్ లేకుండా వారు మీ




ఖాతాను యాక్సెస్ చేయలేరు.వర్చువల్ లేదా డిస్పోజబుల్ క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగించండి:అనేక ఆర్థిక సంస్థలు వర్చువల్ లేదా పునర్వినియోగపరచలేని క్రెడిట్ కార్డులను అందిస్తాయి. ఇవి మీ క్రెడిట్ కార్డ్ ఖాతాకు లింక్ చేయబడిన తాత్కాలిక కార్డ్ నంబర్‌లు, అయితే లావాదేవీ తర్వాత గడువు ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో ఏ మోసగాడు మీ నిజమైన ఖాతాను యాక్సెస్ చేయలేరు.మీ ఖాతాపై నిఘా ఉంచండి: మీ ఖాతాపై నిఘా ఉంచండి. అలాగే క్రమమైన వ్యవధిలో దాన్ని తనిఖీ చేస్తూ ఉండండి. దీంతో ఏదైనా అక్రమ లావాదేవీలు జరిగితే దానికి సంబంధించిన సమాచారం తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోగలుగుతారు. ఖాతాకు సంబంధించిన ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాల గురించి వెంటనే బ్యాంక్‌కి తెలియజేయండి.

# దీపావళికి ముందు ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్‌న్యూస్ అందనుందా?

ఇప్పటివరకు ప్రభుత్వం నుండి అధికారిక ప్రకటన రాలేదు. కానీ గత సంవత్సరాల మాదిరిగానే ఈసారి కూడా దీపావళికి ముందు నవరాత్రి తర్వాత ఈ ప్రకటన వెలువడే అవకాశం ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం ఈ పద్ధతిని అవలంబిస్తోంది.. ఈసారి దీపావళికి ముందు కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులు, పెన్షనర్లకు పెద్ద ఉపశమనం ఇవ్వవచ్చు. మనీ కంట్రోల్ నుండి వచ్చిన వార్తల ప్రకారం.. జూలై నుండి డిసెంబర్ 2025 వరకు కరువు భత్యం (%ణూ%)ను మూడు శాతం పెంచవచ్చు. ఇది జరిగితే ప్రస్తుతం 55%గా ఉన్న కరువు భత్యం 58%కి పెరుగుతుంది. దాదాపు 1 కోటి మంది ఉద్యోగులు, పెన్షనర్లు దాని ప్రత్యక్ష ప్రయోజనాన్ని పొందుతారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు కరువు భత్యాన్ని సమీక్షిస్తుంది. జనవరిలో ఒకసారి, జూలైలో రెండవసారి. నవరాత్రి తర్వాత, దీపావళికి ముందు దీనిని ప్రకటించవచ్చని భావిస్తున్నారు.డీఏను గతంలో కూడా పెంచారుఈ సంవత్సరం మార్చిలో ప్రభుత్వం జనవరి నుండి జూన్ 2025 వరకు %ణూ%ని 2% పెంచింది. ఆ సమయంలో %ణూ% 53% నుండి 55% కి పెరిగింది. ఇప్పుడు తదుపరి పెంపుదల %ణూ% 3% ఎక్కువ పెరిగితే అది నేరుగా 58% అవుతుంది. దీని వలన ప్రతి నెలా జీత, పెన్షన్ కొన్ని వందల రూపాయలు పెరుగుతాయి. ఇది పండుగ సీజన్‌లో ఉపశమనం కలిగిస్తుంది.డియర్‌నెస్ అలవెన్స్ ఎల్లప్పుడూ ప్రాథమిక జీతం లేదా ప్రాథమిక పెన్షన్ ప్రకారం లభిస్తుంది. దీని అర్థం ప్రతి వ్యక్తి అందుకునే మొత్తం అతని ప్రాథమిక జీతం లేదా పెన్షన్‌పై ఆధారపడి ఉంటుంది. ఒక పెన్షనర్ ప్రతి నెలా రూ.9,000 పెన్షన్ పొందుతున్నాడని అనుకుందాం. ప్రస్తుతం 55% %ణూ% ప్రకారం, అతనికి రూ.4,950 అదనంగా లభిస్తుంది. %ణూ% 58%కి పెరిగితే అతనికి రూ.5,220 లభిస్తుంది. ఈ విధంగా అతనికి ప్రతి నెలా రూ.270 అదనంగా లభిస్తుంది.ఇది కూడా చదవండి: %వీవ్‌తీశీ క్ష్ఖఅశీఅ%: మెట్రో స్టేషన్‌లోకి అతిపెద్ద అరుదైన బల్లి.. హడలిపోయిన ప్రయాణికులుఇప్పుడు ఒక ఉద్యోగి



మూల జీతం రూ.18,000 అనుకుందాం. ప్రస్తుతం 55% %ణూ% అంటే రూ.9,900 ఇస్తున్నారు. %ణూ% 58% అయితే రూ.10,440 అందుతుంది. అంటే ప్రతి నెలా రూ.540 పెరుగుదల ఉంటుంది. ఈ మొత్తం చిన్నదిగా అనిపించవచ్చు. కానీ మొత్తం సంవత్సరానికి జోడిస్తే చాలా మార్పు ఉంటుంది. అంతేకాకుండా పండుగల సమయంలో ప్రతి రూపాయి ప్రాముఖ్యత పెరుగుతుంది.కరువు భత్యం ఎలా నిర్ణయిస్తారు?ప్రభుత్వం పారిశ్రామిక కార్మికులకు %జూ×-×ఔ% అంటే వినియోగదారుల ధరల సూచిక నుండి వచ్చిన డేటా ఆధారంగా %ణూ% ని లెక్కిస్తుంది. ఆహార పదార్థాలు, రోజువారీ వస్తువుల ధరలు పెరిగితే ఈ సూచిక కూడా పెరుగుతుంది. అలాగే తదనుగుణంగా పెరుగుతుంది.ప్రకటన ఎప్పుడు చేయవచ్చు?ఇప్పటివరకు ప్రభుత్వం నుండి అధికారిక ప్రకటన రాలేదు. కానీ గత సంవత్సరాల మాదిరిగానే ఈసారి కూడా దీపావళికి ముందు నవరాత్రి తర్వాత ఈ ప్రకటన వెలువడే అవకాశం ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం ఈ పద్ధతిని అవలంబిస్తోంది. పండుగకు ముందు ఉద్యోగులకు ఉపశమనం లభిస్తుంది. అటువంటి పరిస్థితిలో ఈసారి కూడా అదే జరుగుతుందని భావిస్తున్నారు. ప్రభుత్వం 3% పెంపును ప్రకటిస్తే దీపావళికి ముందు లక్షలాది కుటుంబాలకు కొంత ఉపశమనం లభిస్తుంది.పండుగ సీజన్‌లో కొంత ఉపశమనం:ద్రవ్యోల్బణం అందరి ఆందోళనలను పెంచుతున్న ఈ సమయంలో ఈ 3% %ణూ% పెంపు చిన్న వర్గాలకు పెద్ద మద్దతుగా ఉండవచ్చు. ముఖ్యంగా జీతం లేదా పెన్షన్ తక్కువగా ఉన్న ఉద్యోగు, పెన్షనర్లకు, పండుగ సమయంలో ఈ పెంపు వారికి కొంత ఉపశమనం కలిగిస్తుంది.

## అమ్మబాబోయ్.. ఇక కొనడం కష్టమే..

## ఆల్ టైం హైకి బంగారం, వెండి ధరలు.. తాజా రేట్లు ఇవే..



బంగారం ధర పరుగులు పెడుతోంది.. పసిడి గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా పెరిగి రికార్డు స్థాయికి చేరింది. బంగారంతోపాటు వెండి ధర కూడా భగ్గుమంటోంది. బంగారం ధర నాన్‌స్టాప్‌గా.. పెరిగి లక్షా 10 వేల మార్క్ దాటింది. అటు వెండి కూడా బంగారం బాటలోనే పయనిస్తోంది.. మంగళవారం (సెప్టెంబర్ 9, 2025) బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి..బంగారం ధర పరుగులు పెడుతోంది.. పసిడి గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా పెరిగి రికార్డు స్థాయికి చేరింది. బంగారంతోపాటు వెండి ధర కూడా భగ్గుమంటోంది. బంగారం ధర నాన్‌స్టాప్‌గా.. పెరిగి లక్షా 10 వేల మార్క్ దాటింది. అటు వెండి కూడా బంగారం బాటలోనే పయనిస్తోంది.. మంగళవారం (సెప్టెంబర్ 9, 2025) బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి.. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై ఏకంగా రూ.1,360 పెరిగి.. 1,10,290కి చేరింది. 22 క్యారెట్ల పసిడిపై రూ.1250 మేర ధర పెరిగి.. రూ.1,01,100 కి పెరిగింది. అటు వెండి కూడా కిలో పై రూ.3వేలు పెరిగి.. రూ.1,30,000కి చేరింది.. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.ప్రధాన నగరాల్లో బంగారం ధరలు..హైదరాబాద్‌లో 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,290 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.1,01,100 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,40,000 గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,10,290 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.1,01,100 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,40,000 గా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగార ధర 1,10,440, 22 క్యారెట్ల ధర రూ.1,01,25 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,30,000లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగార ధర 1,10,290, 22 క్యారెట్ల ధర రూ.1,01,100 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,30,000లుగా ఉంది.చెన్నైలో 24క్యారెట్ల బంగారం ధర రూ.1,10,730 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,01,500 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,40,000 గా ఉంది.ట్రంప్ సుంకాల సీజన్ మొదలైనప్పటి నుంచి బంగారం- టాప్‌గేర్‌లో పరుగులు పెడుతోంది. గత రెండునెలల్లో పసిడి స్పీడుకు పగ్గాలు పడటం లేదు. రోజురోజుకీ ధర పెరుగుతుందేగానీ, డౌన్‌ట్రెండ్ మాత్రం కనిపించడం లేదని ముమ్ముందు మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.గమనిక.. బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుం టాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసు కోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

## భారత్‌లోకి టిక్ టాక్

## రీఎంట్రీ ఇస్తుందా? క్లారిటీ ఇచ్చిన కేంద్ర మంత్రి




భారతదేశం లాగే అమెరికాలో కూడా టిక్‌టాక్ నిషేధించింది. అయితే అమెరికన్ కొనుగోలుదారులు ఈ యాప్‌ను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని అమెరికా అధ్యక్షుడు చెబుతున్నారు. జాతీయ భద్రతకు ముప్పు ఉందని పేర్కొంటూ అమెరికా ఈ సంవత్సరం ఈ యాప్‌ను నిషేధించింది. అమెరికాలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల చైనాను సందర్శించారు. అప్పటి నుండి చైనా %-% భారతదేశం మధ్య సంబంధాలలో చాలా స్నేహపూర్వక వాతావరణం నెలకొంది. అటువంటి పరిస్థితిలో రెండింటి మధ్య ఈ మెరుగుదల తర్వాత ప్రభుత్వం చైనీస్ యాప్ టిక్‌టాక్‌పై నిషేధాన్ని కూడా ఎత్తివేస్తుందనే ఊహాగానాలు వస్తున్నాయి. అయితే ప్రభుత్వం నుండి కూడా ఈ ప్రకటన వచ్చింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఇటీవల ప్రభుత్వ వైఖరిని అధికారికంగా స్పష్టం చేశారు. ఈ ప్రచారంపై కేంద్రం తాజాగా స్పందించింది. టిక్‌టాక్ రీఎంట్రీ వార్తలను తోసిపుచ్చింది. చైనా యాప్ టిక్‌టాక్‌పై నిషేధాన్ని ఎత్తివేయాలని ప్రభుత్వం యోచించడం లేదని పేర్కొంది.ఇది కూడా చదవండి: %జశీఎఎతీశీఖఎష్ట్ర%: మీ ఇంట్లో బొద్దింకలు పెరిగిపోతున్నాయా? ఈ ట్రిక్స్ పాటిస్తే అస్సలు ఉండవు!ఈ మేరకు టిక్‌టాక్‌పై నిషేధాన్ని ఎత్తివేసే ప్రణాళిక పరిశీలనలో లేదని అశ్వినీ వైష్ణవ్  స్పష్టం చేశారు. మనీకంట్రోల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. ఈ విషయంపై ప్రభుత్వంలో ఎలాంటి చర్చలూ జరగలేదని వెల్లడించారు. భారత్‌లో టిక్‌టాక్‌పై విధించిన నిషేధం ఎత్తివేతకు సంబంధించిన ఎటువంటి ప్రతిపాదన లేదని కూడా స్పష్టం చేశారు.మెట్రో స్టేషన్‌లోకి అతిపెద్ద అరుదైన బల్లి.. హడలిపోయిన ప్రయాణికులుఇది కూడా చదవండి: %వీవ్‌తీశీ క్ష్ఖఅశీఅ%: మెట్రో స్టేషన్‌లోకి అతిపెద్ద అరుదైన బల్లి.. హడలిపోయిన ప్రయాణికులుటిక్‌టాక్‌ను ఎప్పుడు నిషేధించారు?చైనాతో సరిహద్దు ఉద్రిక్తత కారణంగా దాదాపు 5 సంవత్సరాల క్రితం భారత ప్రభుత్వం టిక్‌టాక్‌తో సహా అనేక చైనీస్ యాప్‌లను నిషేధించింది. మొదటి ఆర్డర్‌లోనే నిషేధించాల్సిన యాప్‌ల జాబితాలో టిక్‌టాక్ కూడా ఉంది. ఆ సమయంలో ఈ యాప్‌లు భారతదేశ సార్వభౌమాధికారం, ఐక్యత, భద్రత, శాంతిభద్రతలకు ముప్పు అని ప్రభుత్వం పేర్కొంది. టిక్‌టాక్‌తో పాటు బైట్‌డాన్స్ ఇతర యాప్‌లను కూడా ఆ సమయంలో భారతదేశంలో నిషేధించారు. వీటిలో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ హలో, వీడియో ఎడిటింగ్ యాప్ క్యాప్‌కట్ మొదలైనవి ఉన్నాయి.ఇది అమెరికాలో కూడా నిషేధంభారతదేశం లాగే అమెరికాలో కూడా టిక్‌టాక్ నిషేధించింది. అయితే అమెరికన్ కొనుగోలుదారులు ఈ యాప్‌ను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని అమెరికా అధ్యక్షుడు చెబుతున్నారు. జాతీయ భద్రతకు ముప్పు ఉందని పేర్కొంటూ అమెరికా ఈ సంవత్సరం ఈ యాప్‌ను నిషేధించింది. అమెరికాలో దీని ఆపరేషన్ కోసం షరతు ఏమిటంటే, ఈ యాప్ యజమాని ఒక అమెరికన్ వ్యక్తి లేదా కంపెనీ అయి ఉండాలి.

## : జియో అద్భుతమైన ఆఫర్.. 2GB డేటాతో 20 డేటా ఉచితం,

%జీఅశీ ాశ్రీఖఅ%: ఈ ప్లాన్‌లో రిలయన్స్ డిజిటల్ నుండి ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను కొనుగోలు చేయడంపై మీకు 399 తగ్గింపు లభిస్తుంది. దీనితో పాటు ఈ ప్లాన్ లో అజియో నుండి కొనుగోలు చేయడంపై మీకు రూ.200 తగ్గింపు కూడా లభిస్తుంది. ఇది.. మీరు కూడా జియో సిమ్ కార్డును ఉపయోగిస్తున్నారా? రూ.1000 కంటే తక్కువ చెల్లుబాటుతో గొప్ప ప్లాన్ కోసం చూస్తున్నారా? అయితే జియో రూ.899 ప్లాన్ మీకు గొప్ప ఎంపిక కావచ్చు. ఇందులో కంపెనీ అదనపు డేటాను కూడా అందిస్తోంది.ఇది కూడా చదవండి: %ూజ దీశ్రీఖర్%: మీ ఏసీ నుంచి ఇలాంటి సంకేతాలు వస్తున్నాయా? అయితే పేలుడుకు సంకేతాలు.. జాగ్రత్త! దీనితో పాటు ఈ ప్లాన్‌లో మీకు ఇతర ప్రయోజనాలు కూడా లభిస్తాయి. దీనితో పాటు ఈ ప్లాన్‌లో కొన్ని అదనపు కూపన్లు కూడా ఉంటాయి. ఉదాహరణకు జియో, జోమాటో 20 ప్లాన్‌లలో గోల్డ్ మెంబర్ షిప్ అందుబాటులో ఉంది. ఈ గొప్ప ప్లాన్ గురించి తెలుసుకుందాం. జియో తన కోట్లాది మంది వినియోగదారులకు 899 రూపాయల గొప్ప ప్లాన్‌ను అందిస్తోంది. దీనిలో కంపెనీ 90 రోజుల చెల్లుబాటును అందిస్తోంది. దీనితో పాటు ఈ ప్లాన్‌లో మీరు రోజుకు  డేటాను కూడా పొందుతారు. దీనితో పాటు ఈ ప్లాన్ అదనపు డేటాను కూడా అందిస్తోంది. ఈ ప్లాన్‌లో మీరు డేటా గురించి అస్సలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కంపెనీ తన తొమ్మిదవ వార్షికోత్సవ వేడుక ఆఫర్ కింద మొత్తం 90 రోజుల పాటు జియో హాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్‌ను ఉచితంగా అందిస్తోంది.

## జీఎస్టీ 2.0 ఎఫెక్ట్?- తగ్గుతున్న వాహనాల ధరలు
# - మరి నిత్యావసరాల సంగతేంటి?
### జీఎస్టీ తగ్గింపుతో దిగివస్తున్న ధరలు- కానీ!




జీఎస్టీ రేట్ల తగ్గింపుపై ప్రజల నుంచే కాకుండా పరిశ్రమ వర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ఈ ప్రగతిశీల సంస్కరణ వల్ల గణనీయమైన మార్పును చూడబోతున్నామని, ఆర్థిక సంవత్సరం ఊహించిన దానికన్నా మెరుగ్గా ఉంటుందని చెబుతున్నాయి. జీఎస్టీ తగ్గింపు వల్ల చేకూరే ప్రయోజనాలన్నిటినీ వినియోగదారులకే అందేలా చూస్తామని హామీ ఇస్తున్నాయి. ఈ మేరకు తమ ఉత్పత్తులపై ధరలు తగ్గిస్తున్నట్లు పలు సంస్థలు ప్రకటించాయి.

### తగ్గుతున్న వాహనాల ధరలు!

జీఎస్టీ తగ్గింపు వల్ల చేకూరే పూర్తి ప్రయోజనాలను వినియోగదారులకే అందేలా పని చేస్తామని టీవీఎస్ మోటార్ కంపెనీ తెలిపింది. పెట్రోల్ లేదా డీజిల్ వాహనాలపై జీఎస్టీని 28 శాతం నుంచి 18శాతానికి తగ్గించడం వల్ల తమసంస్థ ఉత్పత్తుల కొనుగోలుపై కస్టమర్లు భారీగా లబ్ధి పొందుతారని టీవీఎస్ డైరెక్టర్ కె.ఎన్ రాధాకృష్ణన్ వివరించారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు నిర్ణయం సాహసోపేతమైన పరివర్తనం కలిగించేదన్న ఆయన దాని వల్ల సమాజంలో వినియోగం పెరుగుతుందని చెప్పారు. జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు వల్ల తమ వాహనాల మోడళ్లను బట్టి 4.48 లక్షల రూపాయల వరకు ధర తగ్గుతుందని కియా ఇండియా తెలిపింది. కారెన్స్‌పై రూ.48వేలు, కార్నివాల్‌పై రూ.4.48లక్షలు తగ్గించనున్నట్లు ఓ ప్రకటనలో వివరించింది. తమ మోడళ్లపై రూ.54వేల నుంచి రూ.3లక్షల దాకా ధరలు తగ్గించనున్నట్లు జేఎస్?డబ్ల్యూ ఎంజీ  మోటార్ ఇండియా వెల్లడించింది. నిస్సాన్ మోటార్ ఇండియా తమ ఎస్?యూవీ మాగ్నైట్‌పై లక్ష రూపాయల వరకు వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపింది. సెప్టెంబరు 22 తర్వాత చేసే అన్ని డెలవరీల ధరలను సవరిస్తున్నట్లు ప్రకటించింది. లగ్జరీ కార్ల తయారీ సంస్థ లెక్సస్ తమ వాహనాలపై జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం రూ.20.8లక్షల వరకూ ఉంటుందని దాన్ని మొత్తం వినియోగదారులకే అందిస్తామని తెలిపింది. మరో లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి ఇండియా తమ కార్ల రేంజ్‌ను బట్టి జీఎస్టీ తగ్గింపు రూ.2.6లక్షల నుంచి రూ.7.8 లక్షల వరకు ఉంటుందని ప్రకటించింది.

### గేమ్ ఛేంజర్?

జీఎస్టీ రేట్లను రేషనలైజ్ చేయడాన్ని ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ప్రశంసించింది. ఇది అత్యంత ప్రగతిశీల సంస్కరణ అని, చిన్న అమ్మకందారులకు ఒక గేమ్‌ఛేంజర్ లాంటిదని కొనియాడింది. కస్టమర్, సెల్లర్ల పర్యావరణంతో పాటు పూర్తి ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన సానుకూల ప్రభావం చూపిస్తుందని అమెజాన్ ఇండియా ఉపాధ్యక్షుడు సౌరభ్ శ్రీ వాస్తవ తెలిపారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల సెల్లర్లకు డిజిటల్ వాణిజ్యం దగ్గరవుతుందని తెలిపారు. కొత్త రేట్లకు అనుగుణంగా అంతర్గతంగా మార్పులు చేసుకుంటున్నామన్న అమెజాన్ జీఎస్టీ తగ్గింపు వల్ల సెప్టెంబర్ 23న ప్రారంభమయ్యే గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్‌లో ప్రభావం ఉంటుందని చెప్పారు. అమెరికా టారిఫ్‌ల వల్ల భారీగా మార్పులు ఏమీ కనిపించలేదన్న ఆయన, 2030 కల్లా 80 బిలియన్ డాలర్ల భారత ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేయాలన్న లక్ష్యంపై పనిచేస్తున్నట్లు వివరించారు.

### నిత్యావసర సరకుల సంగతేంటి?

కొత్త ఎంఆర్?పీ ధరలు కలిగిన నిత్యావసరాలు మార్కెట్‌లోకి వచ్చేందుకు కొంత సమయం పడుతుందని గోద్రెజ్ సంస్థ అంచనా వేసింది. జీఎస్టీ ధరల తగ్గింపు అక్టోబర్ మధ్య కాలంలోనే కస్టమర్లకు అందుబాటులోకి వస్తుందని తెలిపింది. పాత ఎంఆర్?పీలపైనే విక్రయాలు సాగిస్తే దాని ప్రయోజనాలు నేరుగా కస్టమర్లకు చేరకపోవచ్చని తెలిపింది. జీఎస్టీ రేట్లు తగ్గించిన వస్తువులే కాక యథాతథంగా ఉన్న జీఎస్టీ ఉన్న ఉత్పత్తిదారులకు కూడా లాభం జరుగుతుందని గోద్రెజ్ సీఈవో సుధీర్ సీతాపతి వివరించారు. ప్రజల వినియోగం, ఖర్చులు పెరగడమే అందుకు కారణమని వివరించారు. త్వరలో గణనీయమైన సానుకూల ప్రభావం చూడబోతున్నామన్న ఆయన, ఆర్థిక సంవత్సరం అంచనాల కంటే మెరుగ్గా ఉంటుందని అంచనావేశారు.

## డెబిట్ కార్డుపై ప్రమాద బీమా
## - పరిహారం చెల్లించని బ్యాంకు, ఇన్సూరెన్స్?




డెబిట్ కార్డుపై ప్రమాద బీమా- బాధిత కుటుంబానికి పరిహారాన్ని చెల్లించేందుకు బ్యాంకు, బీమా కంపెనీ కొర్రీలు- దీనితో ఫైన్ వేసిన కోర్టు మనలో చాలా మంది వద్ద బ్యాంకు డెబిట్ (ఏటీఎం) కార్డులు ఉంటాయి. అయితే ఆ కార్డులతో పాటు ప్రమాద బీమా పాలసీ జారీ అవుతుందనే విషయం చాలా మందికి తెలియదు. ఇందుకుగానూ డెబిట్ కార్డుల కస్టమర్ల నుంచి వార్షిక ఛార్జీలతో పాటు వస్తుసేవల పన్ను (జీఎస్టీ)ను బ్యాంకులు వసూలు చేస్తాయి. ఆ 'ఆన్? టూ ది యూజర్'? కార్డు వినియోగంలో ఉండగా బ్యాంకు ఖాతాదారుడు రోడ్డు, రైలు, విమాన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతే, అతడి నామినీకి బీమా పరిహారాన్ని చెల్లిస్తారు. అయితే ఓ కేసులో డెబిట్ కార్డు యూజర్ ఒకరు ప్రమాదంలో చనిపోగా, ఆయన నామినీకి పరిహారాన్ని చెల్లించేందుకు బ్యాంకు, బీమా సంస్థ నిరాకరించాయి. అంతేకాదు రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఎదుట కుంటిసాకులను చూపించాయి. ఇంతకీ ఆ ఏమిటీ కేసు? చివరికి ఏం జరిగింది? దీని నుంచి ప్రతీ డెబిట్ కార్డు యూజర్ నేర్చుకోవాల్సిన అంశాలు ఏమిటి? అనేది ఇప్పుడు చూద్దాం.

### అసలు ఏమైంది?

హిమాచల్?ప్రదేశ్‌లోని బద్ది పట్టణానికి చెందిన బల్దేవ్ భాటియా కుమారుడు జగత్ ప్రకాశ్. పట్టణంలోని యాక్సిస్ బ్యాంక్ బ్రాంచ్‌లో జగత్ ప్రకాశ్‌కు ఖాతా ఉంది. రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా కవరేజీ సదుపాయంతో కూడిన ఒక డెబిట్ (ఏటీఎం) కార్డును ఆయనకు యాక్సిస్ బ్యాంకు మంజూరు చేసింది. ఆ ప్రమాద బీమా పాలసీని న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ ద్వారా జగత్ ప్రకాశ్‌కు బ్యాంకు జారీ చేసింది. 2017 సంవత్సరం సెప్టెంబరు 18న రోడ్డు ప్రమాదంలో జగత్ ప్రకాశ్ చనిపోయారు. దీనికి కొన్ని రోజుల ముందు వరకు కూడా డెబిట్ కార్డును ఆయన ఉపయోగించారు. అంటే ప్రమాద బీమా పరిహారాన్ని పొందేందుకు జగత్ ప్రకాశ్ కుటుంబానికి అర్హత ఉంది. అందుకే జగత్ ప్రకాశ్ మరణం తర్వాత బీమా పరిహారం కోసం యాక్సిస్ బ్యాంకుతో పాటు న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీకి బల్దేవ్ భాటియా దరఖాస్తు సమర్పించారు. అయితే బ్యాంకు, బీమా కంపెనీ రెండూ పరిహారాన్ని చెల్లించడానికి నో చెప్పాయి.

### నో నో బ్యాంకు, బీమా కంపెనీ వాదన

తమకు న్యాయం చేయాలంటూ హిమాచల్?ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్‌లో ఉన్న జిల్లా వినియోగదారుల కమిషన్‌ను జగత్ ప్రకాశ్ కుటుంబీకులు ఆశ్రయించారు. అక్కడ కూడా వారి విన్నపం తిరస్కరణకు గురైంది. ఈమేరకు 2024 మార్చి 27న జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశాలు ఇచ్చింది. ఈ ఆదేశాలను హిమాచల్?ప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల కమిషన్‌లో జగత్ ప్రకాశ్ కుటుంబీకులు సవాల్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఎదుట యాక్సిస్ బ్యాంకు, న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ ప్రతినిధులు వినిపించిన వాదనల గురించి ప్రతీ ఒక్కరు తెలుసుకోవాల్సిందే. "మేం ఖాతాదారుడికి, అతడి నామినీకి బ్యాంకింగ్ సౌకర్యాలను మాత్రమే కల్పిస్తాం. ఆ ప్రమాద బీమా పాలసీని మంజూరు చేసిన బీమా కంపెనీయే పరిహారాన్ని చెల్లించాలి. డెబిట్ కార్డు యూజర్‌కు ప్రమాదం జరిగాక, 90 రోజుల్లోపు మాకు బాధిత కుటుంబం సమాచారాన్ని ఇవ్వలేదు. అందుకే ఈ క్లెయిమ్ చెల్లదు" అని యాక్సిస్ బ్యాంకు వాదించింది. "జగత్ ప్రకాశ్ కుటుంబం నుంచి మాకు ప్రమాద బీమా క్లెయిమ్ అప్లికేషన్ ఏదీ అందలేదు. మరణించిన వ్యక్తికి (జగత్ ప్రకాశ్‌కు) ప్రమాద బీమా కవర్ ఉందని కూడా నిరూపితం కాలేదు. అందుకే బీమా పరిహారాన్ని చెల్లించే బాధ్యత మాపై లేదు" అని న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ తేల్చి చెప్పింది.

### బ్యాంకు, బీమా కంపెనీ వాదనలన్నీ తూచ్

ఈ అంశంపై హిమాచల్?ప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఇంద్ర సింగ్ మెహతా కీలక ఆదేశాలు ఇచ్చారు. ఆయన జారీ చేసిన ఆర్డర్స్ ప్రకారం, మరణించిన వ్యక్తి (జగత్ ప్రకాశ్) ప్రమాదానికి గురికావడానికి కొన్ని రోజుల ముందు వరకు డెబిట్ కార్డును ఉపయోగించారు. దీంతో ప్రమాద బీమా కవరేజీ యాక్టివ్‌గా ఉండగానే జగత్ ప్రకాశ్ చనిపోయారని నిర్ధరించారు. జగత్ ప్రకాశ్ మరణించాక 90 రోజుల్లోగా తమకు సమాచారాన్ని ఇవ్వలేదనే బ్యాంకు వాదన తప్పు అని తేలింది. ఎందుకంటే జగత్ ప్రకాశ్ రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వెంటనే కేసు, ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి.

# రీల్స్" చూసి మందులు వేసుకుంటున్నారా?

### మిడిమిడి జ్ఞానం మింగేసే వైద్యం
### - ఈ జాగ్రత్తలు తప్పనిసరి!



వైద్యం అనేక సంభావ్యతలపై ఆధారపడి ఉంటుంది. వచ్చిన వ్యాధి, శరీర స్వభావం, అప్పటికే ఉన్న సమస్యలు, మానసిక స్థితిగతులు, చేస్తున్న పని ఇలా చాలా చూడాల్సి ఉంటుంది. నిపుణులైన వైద్యులు అన్ని అంశాలను బేరీజు వేసి, సూత్రీకరణ చేశాకే మందులు ఇస్తారు. కానీ ఇప్పుడు చాలా చిత్రమైన పరిస్థితులు వచ్చేశాయి. ఎవరో, వారి అర్హతలేంటో తెలియదు కానీ, వైద్య సలహాలు ఇచ్చేస్తున్నారు. వాటిని గుడ్డిగా అనుసరించే వారూ అంతే సంఖ్యలో ఉంటున్నారు. మరికొంతమందైతే ఎక్కడో చదివి, ఎవరో చెప్పింది విని సొంతంగా మందులు వాడేస్తున్నారు. ఇలా చేయడం వల్ల వ్యాధి తీవ్రత తగ్గకపోగా, కొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయి. చాలా సార్లు ఇలాంటి వైద్యం వికటించే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మందులు వేసుకునేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం! కొన్ని ఔషధాలు, ఆహార పదార్థాలు, విటమిన్లు, మూలికలు పరస్పర చర్యలు కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఏకకాలంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ రకాలు తీసుకుంటే మందుల సామర్థ్యం విపరీతంగా పెరగడమో, తగ్గడమో జరుగుతుందంటున్నారు. అందుకే ఔషధాలు వైద్యులు చెప్పినట్టే తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎసిడిటీ, కడుపుఉబ్బరం ఇతర సమస్యలు తగ్గడానికి పరగడుపున కొన్ని మాత్రలు వాడుతుంటారు. వెంటనే ఐరన్ లోపానికి మందులు వేసుకున్నా శరీరం శోషించుకోదని నిపుణులు చెబుతున్నారు. చాలామంది రక్తం పలుచబడే మందులను



వాడుతుంటారని, వారు కొన్ని రకాల పెయిన్ కిల్లర్స్, ఫంగల్ మందులు వాడితే కడుపులో రక్తస్రావమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. వాపు తగ్గడానికి మందులు వాడుతూ, పెయిన్ కిల్లర్లు, స్టెరాయిడ్స్ తీసుకుంటే సమస్య మరింత జటిలమవుతుందంటున్నారు. ప్రస్తుతం రెండు రకాల పెయిన్ కిల్లర్స్ కలిపి వస్తున్నాయని, ఇలాంటివి తరచూ వాడితే కాలేయం దెబ్బతింటుందని, వాటితో పాటు జలుబు మందులు వాడిన ప్రమాదమని సూచిస్తున్నారు. మందులు వేసుకుంటూనే షుగర్ తగ్గించుకోండిలా! - ఈ టిప్స్ పాటిస్తే సహజంగానే అదుపులో! ఔషధం-ఆహారం : పాలు, పెరుగు, వెన్న తదితర పాల సంబంధ పదార్థాలు తిన్న వెంటనే యాంటీ బయాటిక్స్ వేసుకుంటే శరీరం శోషించుకోలేదని నిపుణులు చెబుతున్నారు. అలాగే ద్రాక్ష రసం తాగిన వెంటనే బీపీ, షుగర్ మందులు వేసుకుంటే ఆ వ్యాధుల ప్రభావం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఔషధానికీ ప్రత్యేక లక్షణాలు ఉంటాయి. వైద్యులు చెప్పినట్లే వాటిని వాడాలి. టైఫాయిడ్ తదితర సమస్యలకు రెండు, మూడు రోజులు వాడి వదిలేస్తారు. కోర్సు మధ్యలో మానేయకూడదు. భోజనం చేసిన అరగంట తర్వాతే పెయిన్ కిల్లర్ వేసుకోవాలి. వైద్యుడి సలహా తీసుకోకుండా ఔషధాలు వాడకూడదు. ఔషధాలు వాడినప్పుడు అలర్జీలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. - డా. వి. రామనర్సింహం, విశ్రాంత ఆచార్యులు, ఆంధ్ర వైద్య కళాశాల ఔషధాలు-విటమిన్స్ : చాలామంది సామాజిక మాధ్యమాల్లో చూసి విటమిన్ మాత్రలు ఎక్కువగా వాడుతున్నారని, వీటి వాడకం మితిమీరితే కొన్ని రకాల ఔషధాలు పనిచేయవని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో కాల్షియం ఎక్కువగా వాడితే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడతాయని, మెగ్నీషియం, విటమిన్ ఇ మాత్రలు ఇష్టానుసారం తీసుకోకూడదని హెచ్చరిస్తున్నారు. ఔషధం-రోగం : ఆస్తమాతో బాధపడేవారు బీటా బ్లాకర్స్ తీసుకుంటే వ్యాధి తీవ్రత పెరుగుతుందంటున్నారు. అలాగే రక్తపోటు బాధితులు ముక్కులో చుక్కల మందు వేసుకుంటే బీపీ ఎక్కువవుతుందని, నేత్ర సమస్యలతో బాధపడుతున్న వారు జలుబు, దగ్గు మందులు ఎక్కువగా వాడకూడదని చెబుతున్నారు. అలాగే మానసిక సమస్యలుంటే కార్టికో స్టెరాయిడ్స్?ను దూరం పెట్టాలని, బీపీ, మధుమేహ బాధితులు గర్భనిరోధక మాత్రలు తీసుకుంటే స్ట్రోక్, పక్షవాతం వచ్చే ప్రమాదముందని తెలిపారు. జాగ్రత్తలు తప్పనిసరి : అనారోగ్యం బారిన పడితే తప్పనిసరిగా డాక్టర్లను సంప్రదించాలని, అప్పటికే వాడుతున్న మందుల వివరాలను వారికి తెలియజేయాలని సూచిస్తున్నారు. అలాగే ఆ మందులను ఇతర ఔషధాలతో కలిపి తీసుకోవచ్చా? ఒక్కో ఔషధానికి ఎంత వ్యవధి ఉండాలి? ఆహార పదార్థాలు, పానీయాలు ఏవైనా తీసుకోవడం మానేయాలా? తదితర సందేహాలు నివృత్తి చేసుకోవాలంటున్నారు. ఔషధాలు వేసుకున్న తర్వాత శరీరంలో అనారోగ్య లక్షణాలు తీవ్రమైనా, ఇతర దుష్ప్రభావాలు కనిపించినా వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలని, వారి సూచన మేరకు అవసరమైతే మందులు వేసుకునే సమయం మార్చాలని పేర్కొన్నారు. వీలైనంత వరకు ఒకే సమయానికి వేసుకోవాలని, రోజుకోసారి వేసే మందుల ప్రభావం 24 గంటలే ఉంటుందని తెలిపారు. ఆ సమయం దాటితే అది పనిచేయవని, ముందుగా వేసుకున్నా ఓవర్ డోస్ అవుతుందని హెచ్చరిస్తున్నారు. ఔషధాలు విడుదల చేసే ముందు సుమారు ఐదు దశల్లో ప్రయోగాలు చేస్తారు. జంతువులపై, తర్వాత క్లినికల్ ట్రయల్స్ చేసి పరీక్షలు విజయవంతమైతే మార్కెట్లోకి విడుదల చేస్తారు. ఇలా అల్లోపతి, ఆయుర్వేదం ఎవరి విధానం వారు ప్రయోగాల తర్వాతే మందులు అందిస్తారు. కానీ, సోషల్ మీడియా వేదికలుగా అర్హత లేని వారు ప్రచారం చేస్తే ఇది మ్యాజిక్ రెమిడీ చట్టం కిందకు వస్తుంది. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే నకిలీ వైద్యులపై 500 కేసులు నమోదు చేశాం. - డాక్టర్ శ్రీనివాస్, వైస్ ఛైర్మన్, తెలంగాణ మెడికల్ కౌన్సిల్

### రీల్స్ చూసి మోసపోవద్దు :

అర్హత లేని వారు సామాజిక మాధ్యమాల్లో వైద్యుల అవతారం ఎత్తుతున్నారు. వారిని ఫాలో అయ్యేవారి సంఖ్య వేలల్లో ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో సూచనలు చేసే వ్యక్తి ఆ రంగంలో నిపుణులు అని తెలిస్తే ఆ సూచనలు పాటించడంలో తప్పు లేదని, కానీ ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారనో, ఆ వ్యక్తి ఆకట్టుకునేలా చెబుతున్నారో వైద్య చిట్కాలు పాటించడం చాలా ప్రమాదకరమంటున్నారు. మధుమేహం, అధిక రక్తపోటు, థైరాయిడ్, అధిక బరువు లాంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్నవారు అనర్హులు చెప్పే చికిత్సలు తీసుకుంటూ చివరకు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. పిల్లలకు బలం కోసం ఫలానా పౌడర్ వాడాలని, మలబద్ధకం పోవాలంటే తాము చెప్పినట్టు చేయాలని చెబుతున్న వారి సూచనలు పాటించే తల్లిదండ్రుల సంఖ్య కూడా రోజురోజుకూ పెరుగుతుందని వివరించారు. కొవిడ్ తర్వాత ఆన్?లైన్?లో వైద్య చిట్కాలు పాటించే వారి సంఖ్య పెరిగింది. దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొందరు తమ ఛానెళ్లు, ఇన్?స్టా ద్వారా ప్రచారం చేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రజల కోసం ప్రభుత్వం పల్లె దవాఖానాల్లో, పీహెచ్?సీలలో టెలి మెడిసిన్?ను అందుబాటులోకి తెచ్చింది. వైద్యులను నేరుగా సంప్రదించలేని వారు ఇక్కడ సహాయం పొందొచ్చని పేర్కొన్నారు. : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# మీకు రివర్స్ వాకింగ్ తెలుసా?
# ఇలా నడిస్తే ఆరోగ్యానికి మేలు అంటున్న నిపుణులు!





### రివర్స్ వాకింగ్? ఎప్పుడైనా ట్రై చేశారా?
### ఇలా నడిస్తే సూపర్ బెనిఫిట్స్ మీ సొంతం!

ప్రతి ఒక్కరూ సులభంగా చేసే వ్యాయామాల్లో వాకింగ్ ఒకటి. రోజూ కొంత సమయం నడవడం వల్ల శరీరానికి ఆరోగ్యకరమే కాకుండా, మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వీటితో పాటు వాకింగ్ వల్ల షుగర్?, రక్తపోటు, కీళ్ల నొప్పులు లాంటి ఎన్నో ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చని వివరిస్తున్నారు. అయితే ఇందులో బ్రిస్క్ వాకింగ్, రేస్ వాకింగ్, స్ట్రోల్ వాకింగ్ ఇలా బోలెడన్ని రకాలు ఉన్నాయి. కానీ, మీరెప్పుడైనా రివర్స్ వాకింగ్ ట్రై చేశారా? ఇలా రివర్స్? వాకింగ్ చేయడం వల్ల కూడా కొన్ని ప్రత్యేకమైన ప్రయోజనాలు ఉన్నాయని వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. రివర్స్ వాకింగ్ అంటే ఏంటి: మనం సాధారణంగా ముందుకు నడుస్తుంటాం. కానీ, అడుగులు వెనక్కి వేస్తూ వ్యతిరేక దిశలో నడవటమే రివర్స్ వాకింగ్. మామూలుగా నడిచేటప్పుడు అడుగు ముందుకు వేస్తే మొదట మడమ భాగం నేలకు ఆనుతుంది. ఆ తర్వాత కాలు మొత్తం నేలపై ఆనుతుంది. కానీ రివర్స్ వాకింగ్‌లో ఇందుకు పూర్తి భిన్నంగా, కాలు వెనక్కి వేసే సమయంలో ఫస్ట్? కాలి వేళ్ల భాగం నేలకు ఆనుతుంది. ఆ తర్వాతే పాదం మొత్తం నేలకు తాకుతుంది. ఇలా ఒక్కో అడుగు వెనక్కి వేస్తూ రివర్స్ వాకింగ్ చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

రివర్స్? వాకింగ్? బెనిఫిట్స్?:

కేలరీలు బర్న్?: సాధారణ నడకకంటే రివర్స్ వాకింగ్‌లోనే ఎక్కువ కేలరీలు బర్న్ అవుతాయని నిపుణులు చెబుతున్నారు. అమెరికన్ కాలేజ్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ ప్రకారం మామూలుగా గంటకు 3.5 మైళ్ల వేగంతో నడిస్తే, 4.3 %వీజు%లు కేలరీలు బర్న్ అవుతాయని తెలిపింది. అదే సమయంలో రివర్స్ వాకింగ్ వల్ల 6.0 లు బర్న్ అవుతాయని వెల్లడించింది. కాబట్టి వేగంగా నడవడం కంటే రివర్స్ వాకింగ్ నిమిషానికి 40% ఎక్కువ కేలరీలు బర్న్ చేస్తుందని పేర్కొంది. ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు: ఈ రివర్స్ వాకింగ్ వల్ల ఆస్టియో ఆర్థరైటిస్, జువెనైల్ రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఇది కండరాలను బలోపేతం చేసి మోకాళ్లు, నడుము నొప్పి ఉన్నవారికి ఉపశమనాన్ని అందిస్తుందని చెప్పారు. రివర్స్ వాకింగ్ నడక వేగం, సమతుల్యత మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. స్టెబిలిటీ పెరుగుతుందట: ఈ తరహా వాకింగ్ వల్ల ముఖ్యంగా తొడ వెనక భాగంలోని కండరాలు మరింత బలంగా మారతాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా స్టెబిలిటీ, కండరాల మధ్య సమన్వయం మెరుగవుతుందని వివరిస్తున్నారు. ఫలితంగా పడిపోయే ప్రమాదం తగ్గుతుందని, ముఖ్యంగా వృద్ధులకు బాగా ఉపయోగపడుతుందని నేషనల్? ఇన్?స్టిట్యూట్ ఆఫ్ హెల్త్? పరిశోధకులు వెల్లడించారు. కీళ్ల నొప్పులు తగ్గుతాయి: రివర్స్ వాకింగ్ వల్ల కీళ్లపై ఒత్తిడి తగ్గి కండరాలు బలోపేతం అవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇంకా వెన్ను నొప్పి, మెడ నొప్పి, గాయాల నుంచి త్వరగా కోలుకుంటారని వెల్లడిస్తున్నారు. ఇంకా బ్యాలెన్సింగ్ పెరిగి శరీరాకృతి మెరుగు పడుతుందని నేషనల్? ఇన్?స్టిట్యూట్ ఆఫ్ హెల్త్? పరిశోధకులు అంటున్నారు. ఇలా స్టార్ట్? చేయండి: కొత్తగా రివర్స్ వాకింగ్ ప్రయత్నించేవారు తమకు బాగా తెలిసిన ప్రాంతంలోనే ప్రారంభించాలని నిపుణులు సూచిస్తున్నారు. ముందుగా నేలపై లేదా ట్రెడ్ మిల్‌పై చిన్న చిన్నగా అడుగులు వెనక్కి వేస్తూ ప్రారంభించాలని సలహా ఇస్తున్నారు. ఆ తర్వాత క్రమంగా కాన్ఫిడెన్స్ పెరిగే కొద్దీ ఎక్కువ దూరం రివర్స్ వాకింగ్ చేయొచ్చని చెబుతున్నారు. సాధారణ వర్కవుట్ పూర్తయ్యాక, లేదా అప్పుడప్పుడూ గ్యాప్ ఇస్తూ ఈ తరహా వాకింగ్ చేయాలనేది సలహా ఇస్తున్నారు.  ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే

# టాలీవుడ్ లో సత్తా చాటుతున్న తెలుగమ్మాయి!



మిగతా భాష ఇండస్ట్రీలతో పోల్చుకుంటే టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తెలుగమ్మాయిలకు అవకాశాలు చాలా తక్కువగా ఇస్తారని.. ఇప్పటికే ఎంతోమంది ఈ విషయంపై తమ గొంతును వినిపించారు. ముఖ్యంగా అంజలి, అనన్య నాగళ్ళ ఇలా ఎంతోమంది తెలుగు హీరోయిన్స్ సత్తా చాటే ప్రయత్నం చేశారు కానీ సొంత భాషలో అవకాశాలు రాకపోవడంతో పరాయి భాషలో అవకాశాలు అందుకొని.. అక్కడ స్టార్ హీరోయిన్ లుగా చలామణి అవుతున్నారు. కానీ ఇప్పుడిప్పుడే తెలుగు హీరోయిన్లు కూడా టాలీవుడ్ లో సత్తా చాటే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే బేబీ సినిమాతో సంచలనం సృష్టించి అందరి దృష్టిని ఆకట్టుకుంది వైష్ణవి చైతన్య. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో తెలుగమ్మాయి కూడా వచ్చి చేరింది. ఆమె శివాని నాగారం. తాజాగా వచ్చిన 'లిటిల్ హార్ట్స్' అనే సినిమాతో సరికొత్త విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది ఈ చిన్నది. అసలు విషయంలోకి వెళ్తే... షార్ట్ ఫిలిమ్స్ ద్వారా కెరియర్ మొదలుపెట్టి ఇప్పుడు బిగ్ స్క్రీన్ లో సత్తా చాటుతూ ముందుకు వెళ్తోంది హైదరాబాదీ అమ్మాయి. ప్రస్తుతం 90స్ బయోపిక్ ఫేమ్ మౌళి సరసన లిటిల్ హార్ట్స్ సినిమాలో కాత్యాయని పాత్ర పోషించి యువ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. అంతేకాదు పెద్ద పెద్ద స్టార్ సెలబ్రిటీల చిత్రాలకు పోటీగా నిలిచి స్వదేశీ ప్రతిభ బలంగా నిలబడగలదు అని నిరూపించింది ఈ ముద్దుగుమ్మ. విషయంలోకి వెళ్తే.. సెప్టెంబర్ 5వ తేదీన లిటిల్ హార్ట్స్ సినిమా విడుదలైన విషయం తెలిసిందే. ఈ సినిమాకు పోటీగా అనుష్క 'ఘాటీ' , శివ కార్తికేయన్ 'మదరాసి' చిత్రాలు విడుదలయ్యాయి. ఈ ఇద్దరి బడా సెలబ్రిటీల చిత్రాలను కూడా వెనక్కి నెట్టి రూ.12 కోట్లకు పైగా కలెక్షన్లు వసూలు చేసి సరికొత్త రికార్డు సృష్టించింది ఈ సినిమా.దీంతో టాలెంట్ ఉంటే ఏ భాషలో అయినా సత్తా చాటవచ్చు అని మరొకసారి తెలుగమ్మాయి నిరూపించింది అంటూ పలువురు ఈమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈమె ఎవరు? ఈమె బ్యాక్ గ్రౌండ్ ఏంటి? అనే విషయాలు కూడా ఆరా తీస్తున్నారు.. శివాని నాగారం విషయానికి వస్తే.. ఈమె నటి మాత్రమే కాదు క్లాసికల్ డాన్సర్ అలాగే గాయని కూడా..

1988 హైదరాబాదులో పుట్టిన ఈమె చిన్నప్పటి నుంచే కూచిపూడి నేర్చుకుంది. విల్లా మేరీ కాలేజీలో కామర్స్ లో డిగ్రీ పూర్తి చేసిన ఈమె.. 'అంతర్గత' అనే షార్ట్ ఫిలిమ్ తో నటిగా మారింది. ఇక 2020లో మిస్టర్ గర్ల్ ఫ్రెండ్ అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఇంస్టాగ్రామ్ లో ఈ మెసేజ్ చేసిన ఫోటోలు చూసిన దర్శకులు 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్' చిత్రంలో అవకాశం కల్పించారు. ఆ తర్వాత జాతి రత్నాలు సినిమాలో కూడా ఒక చిన్న పాత్ర పోషి ంచింది. సంగీతంలో ప్రావీణ్యం ఉన్న ఈమె ఖాళీ సమయంలో పిల్లలకు మ్యూజిక్, డాన్స్ నేర్పిస్తూ ఉంటుంది . అలాగే తమ్ముడితో కలిసి పాటలు పాడుతూ.. అటు సోషల్ మీడియాలో కూడా వీటిని పోస్ట్ చేస్తూ భారీ పాపులారిటీ అందుకుంది. ప్రస్తుతం సుహాస్ తో కలిసి 'హే భగవాన్' అనే సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది. మొత్తానికి అయితే సరైన పాత్ర పడి అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె శ్రీ గౌరీ ప్రియ, వైష్ణవి చైతన్య వంటి కొత్త తరం తెలుగు హీరోయిన్ల





## శత్రువులా చూస్తున్నారంటూ మోహన్ లాల్ ఆవేదన!

మాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోగా పేరు సొంతం చేసుకున్న మోహన్ లాల్.. ఇప్పుడు తనను చాలామంది శత్రువులుగా చూస్తున్నారంటూ ఆవేదన పడుతూ మాట్లాడిన మాటలు అభిమానులకు మింగుడుపడడం లేదు. అసలు విషయంలోకి వెళ్తే.. మాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో జస్టిస్ హేమా కమిటీ.. లైంగిక వేధింపులకు సంబంధించిన నివేదిక సమర్పించిన తర్వాత కొంతమంది.. తనపై, తన కమిటీ సభ్యులపై ఆరోపణలు చేయడమే కాకుండా తమను శత్రువుల చూస్తున్నారని పేర్కొన్నారు.. ఇదే విషయంపై మోహన్ లాల్ మాట్లాడుతూ..

"అధ్యక్షుడు అనేది ఒక పదవి మాత్రమే. ఏదైనా సమస్య వస్తే అధ్యక్షుడు ఒక్కడే కారణం కాదు. కానీ ఈ విషయం తెలియక నాపై చాలామంది శత్రుత్వం పెంచుకున్నారు. నిజానికి ఎందుకు నన్ను ఒక శత్రువులా చూస్తున్నారో ఇప్పటికీ అర్థం కావడం లేదు. నాతో పాటు రాజీనామా చేసిన ఇతర వ్యక్తులు తిరిగి కమిటీలోకి వస్తారా? లేదా? అన్నది పూర్తిగా వారి వ్యక్తిగత నిర్ణయం. కానీ అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ను ఎంచుకోవడం ఒక గొప్ప విషయం.. ఎందుకంటే గతంలో మహిళలు చర్చించలేకపోయిన ఎన్నో విషయాలు ఇప్పుడు ధైర్యంగా చర్చిస్తారు. "అమ్మ"కు సపోర్ట్ చేయడానికి ఎప్పుడూ నేను సిద్ధంగా ఉంటాను" అంటూ ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇకపోతే మలయాళ చిత్ర పరిశ్రమలో.. మహిళలు లైంగిక వేధింపులు ఎక్కువగా ఎదుర్కొంటున్నామంటూ జస్టిస్ హేమ కమిటీలో వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్ (అమ్మ) అప్పటి అధ్యక్షుడు మోహన్ లాల్ కూడా రాజీనామా చేశారు. అదే సమయంలో ఆయనతో పాటు మొత్తం 17 మంది సభ్యులు ఉన్న మొత్తం పాలకమండలి కూడా తమ పదవుల నుంచి వైదొలిగారు. ఆ తర్వాతనే ఈ ఏడాది ఎన్నికలు జరగగా శ్వేతా మేనన్ అధ్యక్షురాలిగా ఎన్నికయింది. అంతేకాదు 30 ఏళ్ల చరిత్ర కలిగిన అమ్మలో తొలిసారి ఒక మహిళ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టడం ఇదే తొలిసారి అని చెప్పవచ్చు. ఇక తాను తన పదవికి రాజీనామా చేసినా అమ్మకి మాత్రం ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు మోహన్ లాల్. మోహన్ లాల్ సినీ కెరియర్ విషయానికి వస్తే.. మలయాళం సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న ఈయన ఇటీవల హృదయపూర్వం సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పటికే రూ.50 కోట్ల క్లబ్ లో చేరిన ఈ సినిమా త్వరలో రూ.100 కోట్ల క్లబ్లో కూడా చేరబోతుందని సమాచారం. అలాగే మాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో రూ.100 కోట్ల క్లబ్లో చేరిన తొలి హీరోగా మోహన్ లాల్ రికార్డు సృష్టించడమే కాకుండా ఇటీవల వచ్చిన %ూ%2: ఎంపురాన్, తుడురమ్ చిత్రాలతో కూడా వరుసగా రూ.50 కోట్ల క్లబ్లో చేరి వరుసగా హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. ఇక మరొకవైపు టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలో దోస కింగ్ బయోపిక్ లో చేయబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కానీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.. ప్రస్తుతం వృషభ అనే సినిమా ప్రకటించిన విషయం తెలిసిందే.

# కిష్కింధపురిలో ఆ రిఫరెన్సులు?



: రీసెంట్ గా భైరవం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఇప్పుడు మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అదే కిష్కింధపురి. శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన ఈ సినిమా హార్రర్ థ్రిల్లర్ జానర్ లో తెరకెక్కింది. కౌశిక్ పెగిళ్లపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు గారపాటి నిర్మించారు. రెగ్యులర్ హార్రర్ సినిమాల్లా కాదు ఇప్పటికే ప్రోమోలు, టీజర్, ట్రైలర్ ద్వారా మంచి హైప్ ను తెచ్చుకున్న కిష్కింధపురి హార్రర్ థ్రిల్లర్ జానర్ లోనే కొత్తగా తెరకెక్కిందని అంటున్నారు. ఈ సినిమా రెగ్యులర్ హార్రర్ సినిమాల మాదిరి కాకుండా అందులోని గ్రిప్పింగ్ స్టోరీ, అసాధారణ కథతో అందరినీ ఆశ్చర్యపరుస్తుందని అంటున్నారు. ఈ కథకు శ్రీనివాస్ ఎంతో ఇంప్రెస్ అయ్యారని, కథ విన్న తర్వాత ఆయనెలాంటి మార్పులు చెప్పలేదని తెలుస్తోంది. రామాయణం నుంచి స్ఫూర్తి పొంది అంతేకాదు, కిష్కింధపురి కథ రామాయణం నుంచి ఇన్స్పైర్ అయి తీసుకుందని కూడా టాక్ వినిపిస్తోంది. వాస్తవానికి కిష్కింధపురి అనే టైటిల్ వినగానే ఎవరికైనా ముందు గుర్తొచ్చేది రామాయణమే. కథ, సినిమాలోని చాలా అంశాలు రామాయణంకు కనెక్ట్ అయి ఉంటాయని కూడా అంటున్నారు. ఇప్పటికే రామాయణం నుంచి స్ఫూర్తి పొందిన సినిమాలు ఎన్నో వచ్చాయి. అలా వచ్చిన సినిమాలన్నీ ఆడియన్స్ ను బాగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడు కిష్కింధపురి కూడా ఆ సక్సెస్‌ఫుల్ మార్గాన్నే ఎంచుకున్నట్టు కనిపిస్తోంది. టెక్నికల్ గా కూడా కిష్కింధపురి చాలా రిచ్ గా కనిపిస్తోంది.

అందుకే చిత్ర యూనిట్ సినిమాపై అంత కాన్ఫిడెంట్ గా కనిపిస్తోంది. మరో మూడు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా పాజిటివ్ బజ్ తో రిలీజ్ కానుంది. మరి కిష్కింధపురి ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.



# ఆశలన్నీ ప్రభాస్ మీదే పెట్టుకుంది...!

: మలయాళీ ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్ద కాలంకు పైగా అయింది. అయితే ఇప్పటి వరకు ఒకటి రెండు సినిమాలు తప్ప పెద్దగా విజయాలను ఈమె సొంతం చేసుకోలేక పోయింది. హీరోయిన్‌గా ఈమె చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఫలితాలను అందించడంలో విఫలం అవుతున్నాయి. గత ఏడాది ఈమె నటించిన తంగలన్ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా ఫలితం తారుమారు అయింది, అంతే కాకుండా ఆ సినిమాలో ఈమె పోషించిన పాత్ర కారణంగా అసలు ఉందా లేదా అన్నట్లుగా కామెంట్స్ వచ్చాయి. ప్రస్తుతం మాళవిక మోహనన్ చేతిలో అరకొర సినిమాలు మాత్రమే ఉన్నాయి. అందులో ప్రభాస్‌తో నటిస్తున్న రాజాసాబ్ ఒకటి అనే విషయం తెల్సిందే. ప్రభాస్ రాజాసాబ్ మూవీలో ముగ్గురు ముద్దుగుమ్మలు ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమాలో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్న విషయం తెలిసిందే. ముగ్గురు హీరోయిన్స్‌లో ఒక హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటిస్తోంది. ఇప్పటికే ఈమె పార్ట్ షూటింగ్ పూర్తి అయిందని సమాచారం. రాజాసాబ్ ఈ ఏడాది ఆరంభంలో విడుదల కావాల్సి ఉండగా అనేక కారణాల వల్ల సినిమా వాయిదా పడుతూ వచ్చింది. మొదట ప్రభాస్ బిజీగా ఉండటం వల్ల షూటింగ్ ఆలస్యం అయింది, ఆ తర్వాత వీఎఫ్ఎక్స్ కారణంగా ఆలస్యం అవుతూ వస్తోంది. ఈమధ్య కాలంలో ఎక్కువ సినిమాలు వీఎఫ్ఎక్స్ ఆలస్యం కారణంగా వాయిదా పడుతూ వస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమాపై ఆశలు పెట్టుకుని మాళవిక మోహనన్ ఎదురు చూస్తున్న విషయం తెల్సిందే. ఆమె ఈ సినిమా విడుదల తర్వాతే తెలుగులో మరిన్ని సినిమాలు చేయాలని భావిస్తుందట. టాలీవుడ్లో మాళవిక మోహన్ ఎంట్రీ హీరోయిన్‌గా మాళవిక మోహన్ కి తెలుగులో మంచి ఎంట్రీ అని అంతా భావించారు. కానీ రాజాసాబ్ సినిమా ఆలస్యం కావడం వల్ల ఆమెకు ఎంత వరకు కలిసి వస్తుంది అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజాసాబ్ సినిమా విడుదలకు ముందే తమ సినిమాలో నటించాలి అంటూ పలువురు తెలుగు ఫిల్మ్ మేకర్స్ మాళవికను సంప్రదించారట. కానీ ఆమె మాత్రం ఇప్పటి వరకు తెలుగులో మరే సినిమాకు ఓకే చెప్పలేదు. రాజాసాబ్ సినిమా తర్వాత టాలీవుడ్‌లో తన క్రేజ్ అమాతం పెరగడం ఖాయం. కనుక అప్పుడు మంచి సినిమాల్లో ఆఫర్లు వస్తాయి అనే నమ్మకంతో ఆమె ఉంది. అందుకే ఆమె కొత్త సినిమాలను ఒప్పుకోవడం లేదు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కార్తీతో కలిసి సర్దార్ 2 మూవీలో ఇటీవల ఈమె మలయాళ మూవీ హృదయపూర్వక సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా పెద్దగా ఆడలేదు. పైగా ఆ సినిమా వల్ల మలయాళంలో ఈమెకు చేతి వరకు వచ్చిన ఆఫర్ సైతం కోల్పోవాల్సి వచ్చింది అంటూ పుకార్లు వినిపిస్తున్నాయి. రాజాసాబ్ పూర్తి చేసిన మాళవిక మోహనన్ మరో వైపు సర్దార్ 2 సినిమాలో నటిస్తోంది. కార్తీ హీరోగా నటిస్తున్న ఆ తమిళ మూవీలో ఈమె ఏ మేరకు ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపించబోతుంది అనే విషయంలో క్లారిటీ లేదు. తమిళనాట ఈ అమ్మడికి ఉన్న గుర్తింపు నేపథ్యంలో అక్కడ నుంచి వరుస సినిమాలు వస్తాయని అంతా భావించారు. కానీ ఆమెకు అక్కడ కూడా పెద్దగా ఆఫర్లు వస్తున్నట్లుగా లేవు. అందుకే ప్రస్తుతం చేతిలో సర్దార్ 2 సినిమా మాత్రమే ఉంది. టాలీవుడ్‌లో ఈమె మరిన్ని సినిమాలు చేయాలి అంటే రాజాసాబ్ హిట్

# బాహుబలి మాహిష్మతిని కొట్టేసేలా 30ఎకరాల్లో సెట్

: ముక్కుకు రింగు.. పచ్చబొట్టు.. పొడవాటి జడతో నేచురల్ స్టార్ నాని సర్ ప్రైజ్ ఇచ్చినప్పుడే ఇందులో ఏదో సంథింగ్ ఉందని అంతా ఊహించారు. ఇప్పటివరకూ నాని- శ్రీకాంత్ ఓదెల బృందం - ప్యారడైజ్ - టీజర్, పోస్టర్లతో చాలా మాయాజాలం సృష్టించింది. నాని తన కెరీర్ లో మునుపెన్నడూ లేనంతగా కండలు పెంచి ఆశ్చర్యపరిచాడు. తాను ఎంచుకున్న పాత్ర లుక్ కోసం కఠోరమైన శిక్షణ పొందాడు.

ఒక్క సినిమా కోసం రూపాల్ని మార్చే ఊసరవెల్లిలా మారాడు. ఈ సినిమా వచ్చే ఏడాది 26 మార్చిలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద స్క్రీన్లలో విడుదల కానుంది. ఆసక్తికరంగా స్పానిష్, ఇంగ్లీష్, బెంగాలీ సహా బహు భాషలలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ పర్ఫెక్ట్ ప్లానింగ్ తో ముందుకు సాగుతున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం సినిమాకి అదనపు బలం కానుంది. ఆసక్తికరంగా ప్యారడైజ్ కోసం 30 ఎకరాల్లో బాహుబలి మాహిష్మతిని మించేలా సెట్ ని నిర్మిస్తున్నారని సమాచారం.

ఇది వినడానికి కొంత జోక్ గా అనిపించినా కానీ, టైమ్ పాస్ కోసం చెప్పడం లేదు. నాని ఈ చిత్రంలో ఒక అద్భుతమైన పాత్రలో నటిస్తున్నాడు. అతడు మురికివాడల నుంచి ఎదిగిన గొప్ప వ్యక్తిగా కనిపించబోతున్నాడు. అంటే.. దీనికోసం మురికివాడను సృష్టించాలి కదా! అందుకే %-%బాహుబలి ఆఫ్ స్లమ్స్%-% పాత్ర కోసం %-%మాహిష్మతి ఆఫ్ స్లమ్స్%-%ని హైదరాబాద్ ఔటర్ లోని 30 ఎకరాల్లో ఒక పెద్ద స్లమ్ సెట్ ని క్రియేట్ చేస్తున్నారని తెలుస్తోంది. మురికివాడల మధ్యలో ఒక భారీ వంపు ఉంటుంది. ఇది సినిమా పోస్టర్లలో, టీజర్ లో కనిపించింది. ఈ వంపు ప్రధాన పాత్ర సామ్రాజ్యానికి కేంద్రం. %--%ఈ సెట్ %-%బాహుబలి ఫ్రాంచైజీ నుండి మహిష్మతి సామ్రాజ్యం అంత పెద్దది%--% అని చెబుతున్నారు. ఇంతకుముందు విడుదలైన టీజర్‌లో మురికివాడల నుండి వచ్చి అధికారంలోకి వచ్చే పాత్రను నాని పోషిస్తున్నాడని స్పష్టంగా క్లారిటీ వచ్చేసింది. ట్రైలర్ తో మరింత హైప్ పెంచుతారనడంలో సందేహం లేదు. ప్రస్తుతం పెండింగ్ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. - దసరా - లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని- శ్రీకాంత్ ఓదెల జోడీ ఈసారి ఏదైనా కొత్తగా ఏదైనా చేయాలని తపిస్తున్నారు. దానికోసం ఎంపిక చేసుకున్న కథాంశం కూడా భారీ కాన్వాసుతో కుదిరింది.

ఈ చిత్రంలో నాని విభిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నాడు. నిర్మాతలు రాజీ లేని బడ్జెట్ ని వెచ్చించి ప్రామాణికతను సృష్టించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.

